

జిల్లాలో నాగార్జునసాగర్ ఎడమకాలువకు సంబంధించి మిగులు భూముల ఆక్రమణల వ్యవహారం ప్రభుత్వాలు మారుతున్నా అధికారులు మారుతున్నా కొలిక్కి రావడంలేదు. ఎవరికివారు తప్పుడు పత్రాలు సృష్టించి ఆక్రమణలు చేయడం, గతంలో రైతుల నుంచి కొనుగోలు చేసినట్టుగా పత్రాలు సృష్టించి వాటిని క్రమబద్ధీకరించుకోవడం ఒక దందాగా మారింది. జిల్లాలో పాలేరు జలాశయంనుంచి కల్లూరు మండలం వరకు సాగర్ ప్రధాన కాలవ ప్రవహిస్తోంది. ఈ కాలువ నిర్మాణానికి ఎన్నెస్పీ అధికారులు రైతులనుంచి భారీగా భూములు సేకరించారు.

'మిగులు' మింగేస్తున్నారు

- జిల్లాలో యథేచ్ఛగా ఎన్నెస్పీ కెనాల్ భూముల ఆక్రమణలు
- రియల్ భూంతో భారీగా పెరిగిన భూముల ధరలు
- తప్పుడు పత్రాలతో ఎవరికివారు కబ్జాలకు ప్రయత్నాలు
- రక్షణ చర్యలు మరిచిన అధికారులు
- పూర్వ రికార్డుల ప్రకారం సర్వే చేస్తేనే ఆక్రమణలు వెలుగులోకి

ఖమ్మం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): భూసేకరణ సందర్భంగా అప్పట్లోనే రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించింది. అప్పుడు ఎకరం భూమి విలువ స్వల్పంగా ఉన్నా అప్పట్లో ప్రభుత్వం చెల్లించిన విలువే గొప్పగా చెప్పుకునేవారు. ఆకాశవాయుకింద వర్షాధారంతో కందులు, పెసలు, జొన్నవంటి పంటలు మాత్రమే పండిచే పరిస్థితి ఉండడంతో రైతులు వేలాది ఎకరాల భూములు సాగర్ కాలవల నిర్మాణానికి అందించి పరిహారం పొందారు. సుమారు 60ఏళ్ల క్రితం ప్రభుత్వం సక్రమంగా భూసేకరణ జరిపి రైతులకు పరిహారం చెల్లించగా సాగర్ కాలువ నిర్మాణం పూర్తయ్యిన తరువాత సేకరించిన కొన్ని భూములు మిగిలాయి.

కబ్జా చెరలో మిగులు భూములు

దశాబ్దన్నర కాలంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకోవడంతో సాగర్ ఎడమకాలువకు రెండు వైపులా ఉన్న మిగుల భూముల విలువ రూ.కోట్లకు చేరింది. ఖమ్మంరూరల్, అర్బన్, రఘునాధపాలెం మండలాల్లో సాగర్ మిగులు భూములు ఆర్అండ్‌బీ రహదారి పక్కనే ఉండడంతో ఎకరం రూ.2నుంచి రూ.5కోట్లకు చేరింది. పెరిగిన భూముల ధరలను దృష్టిలో ఉంచుకొని రియల్ వ్యాపారులు ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ పార్టీ నేతల సహకారంతో ఇరిగేషన్, రెవెన్యూ, సర్వేశాఖల అధికారులపై ఒత్తిడి తేవడం, ఎన్‌వోసీలు తీసుకోవడం, చట్టపరంగా ఆ భూములు స్వాహా చేయడం పెద్ద దందాగా మారింది.

ఇప్పటికే ఖమ్మంతో పాటు ఖమ్మంరూరల్, రఘునాధపాలెం, కొణిజర్ల, వైరా, తల్లాడ, కల్లూరు తదితర మడలాల్లో ఎన్నెస్పీ మిగులు భూములను భారీగా కబ్జా చేశారు. ఈ క్రమంలో కొందరు ఇవి తమ పూర్వికుల భూములని, తాతల వారసులుగా మనవళ్లు, మనుమరాళ్ల పేరుతో అమ్మకాలు సాగిస్తున్నారు. మరికొందరు రియల్ వ్యాపారులు అధికారపార్టీ నేతలు ఎన్నెస్పీ మిగులుభూములను సొంత భూములుగా చూపిస్తూ కొనుగోలు పత్రాలు సృష్టించి పూర్వపు రైతుల వారసులకు కొంత ముట్టజెప్పి ఆయా భూములను తమపేరుపై రాయించుకుంటున్నారు. రెవెన్యూ అధికారులతో నోటీసులు ఇప్పించుకుని దానిపై చట్టపరంగా, న్యాయపరంగా పోరాటం చేసి విలువైన భూములు సొంతం చేసుకుంటున్నారు. అలా ఇప్పటికే కొన్ని భూములు అన్యాక్రాంతం కాగా మరికొన్ని భూములను సైతం అన్యాక్రాంతం చేసేందుకు తెరచాటు ప్రయత్నాలు సాగుతున్నాయి.

ప్రకటనలకే పరిమితమైన రక్షణ హామీ..

గతంలో కలెక్టర్లు, ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు ఎన్నెస్పీ మిగులు భూములపై ఉమ్మడి సమావేశాలు నిర్వహించి భూసేకరణ జరిగిన పద్ధతిలో సరిహద్దులు పెట్టి పెన్సింగ్‌లు వేస్తామని చెప్పినా అది ఇంకా అచరణలో పెట్టలేదు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నెస్పీ మిగులు భూములు పలు పద్దతుల్లో ఆక్రమణలకు గురయ్యాయి. ఈ ప్రభుత్వ హయాంలోనైనా అధికారులు స్పందించి మిగులు భూముల వ్యవహారంలో జరుగుతున్న అక్రమాలు నియంత్రించాలని పలువురు కోరుతున్నారు. ఖమ్మం అర్బన్ పరిధిలో కూడా కొంతమంది రియల్ వ్యాపారులు గతంలో తాము రైతులనుంచి కొన్నామని చూపుతూ మిగులు భూములకు పత్రాలు సృష్టించి పాగా వేశారు. ఒకే సర్వేనెంబరు భూమిని ఇద్దరు ముగ్గురు రియల్‌వ్యాపారులు కొనడంతో రియల్ వ్యాపారుల మధ్య వివాదాలు జరిగి ఖమ్మం పోలీసుస్టేషన్లలో కేసులు పెట్టుకున్న పరిస్థితి కూడా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికైనా రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే అధికారులు ఉమ్మడి సర్వే నిర్వహించి హద్దులు తేలిస్తే రూ.వేలకోట్ల విలువైన ఎన్నెస్పీ భూములను కాపాడే అవకాశం ఉంది.




కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం

నేడు సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ కోసం ఇంటర్వ్యూలు

- హాజరుకానున్న ఐదుగురు జీఎంలు

రుద్రంపూర్, (సింగరేణి)ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న డైరెక్టర్ ఆపరేషన్ కోసం సోమవారం హైదరాబాద్‌లో ఇంటర్వ్యూలు నిర్వహించనునున్నట్లు సమాచారం. ఇటీవలి వరకు డైరెక్టర్ ఆపరేషన్స్‌గా పని చేసిన ఎన్‌వీకే. శ్రీనివాస్ సెలవుపై వెళ్లడంతో అదనపు బాధ్యతలను డైరెక్టర్ ఈఅండ్ఎం నిర్వహిస్తున్నారు. అయితే కీలకమైన డైరెక్టర్ ఆపరేషన్ కోసం ఐదుగురు జనరల్ మేనేజర్లు పోటీపడుతున్నారు. ఐదుగురికి సోమ, మంగళవారాల్లో ఎనర్జీ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. డైరెక్టర్ ఆపరేషన్ పోస్టు కోసం మణుగూరు ఏరియాకు చెందిన జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్, శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన జీఎం సూర్యనారాయణ, మందమర్రి జీఎం దేవేందర్, కార్పొరేట్ జీఎం సాయిబాబా, ఆడ్రియాల జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు డైరెక్టర్ పోస్టులకు పోటీపడుతున్నారు. డైరెక్టర్ ప్రాజెక్టు అండ్ ప్లానింగ్‌లో పని చేస్తున్న వెంకటేశ్వరరెడ్డికి కొంతకాలం పదవీకాలాన్ని పొడిగించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా రెండు రోజుల్లో కీలక డైరెక్టర్ ఆపరేషన్ పోస్టు భర్తీ అవకాశం కనిపిస్తోంది.



లోకల్ బది'లీలలు'!

- అడ్డగోలుగా పంచాయతీ సెక్రటరీల ట్రాన్స్‌ఫర్లు
- బదిలీ జరిగిన కొద్ది రోజులకే డిప్యూటేషన్ పేరుతో పూర్వస్థానాలకు..
- మూడు నెలల్లో వంద మందికి స్థానచలనం ?
- పంచాయతీ ఎన్నికల వేళ చర్చనీయాంశంగా వ్యవహారం

ఖమ్మం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల్లో పంచాయతీల పాలనకు కార్యదర్శులే కీలకం. సరిగ్గా ఏడాది క్రితం సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో వారి పాత్ర మరింత క్రియాశీలకంగా మారింది. అభివృద్ధి కార్యక్రమాల నుంచి మొదలుకుని ఆయా పంచాయతీలకు సంబంధించి అన్నీ పనులు చక్కబెట్టాల్సిన బాధ్యత వారిపైనే పడింది. అలాంటి పంచాయతీ సెక్రటరీల బదిలీలపై ఖమ్మం జిల్లాలో పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పంచాయతీల్లో కార్యకలాపాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా గత ఏడాది సెప్టెంబరులో జిల్లా వ్యాప్తంగా పంచాయతీ సెక్రటరీలను బదిలీ చేస్తూ కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే బదిలీ అయిన పదుల కొద్దీ కార్యదర్శులు తమ పలుకుబడిని ఉపయోగించి 'డిప్యుటేషన్ల' పేరుతో గతంలో పనిచేసిన మండలాలకు రావడం గమనార్హం.. కాగా మరికొద్ది రోజుల్లో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వస్తున్న నేపథ్యంలో ఆయా డిప్యుటేషన్ల వ్యవహారం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

కొద్ది రోజులకే కావాల్సిన చోటుకు..

సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు. ఆయా ఉత్తర్వుల ప్రకారం ముందుగా వెళ్లి ఉద్యోగంలో చేరిన కొందరు కార్యదర్శులు తిరిగి గతంలో తాము పనిచేసిన ప్రాంతాలకు వెళ్లేందుకు పైరవీలు (మిగతా 6వ పేజీలో)



ప్రసంగిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పక్కన రాయల నాగేశ్వరరావు, మేయర్ నీరజ, దుర్గాప్రసాద్, బాలసాని యరగర్ల హనుమంతరావు

స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

- మండల, పంచాయతీ పోరులో నూరుశాతం ఫలితాలు సాధించాలి
- ప్రజామోదంతో కాంగ్రెస్ కార్యకర్తలే కుర్చీల్లో కూర్చోవాలి
- సొంత అజెండాతో పార్టీకి ద్రోహంచేసే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి
- ఏడాదిలోనే ఖమ్మం నియోజకవర్గానికి రూ.1,400కోట్లు
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఖమ్మంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సన్నాహక సమావేశం
- హాజరైన నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు

ఖమ్మం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతిప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడు వచ్చినా పదిరోజుల వ్యవధిలోనే మండల, పంచాయతీ ఎన్నికలు పూర్తవుతాయని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలే స్థానిక సంస్థల కుర్చీల్లో కూర్చోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రజా ఆమోదంతో పాటు పార్టీకోసం పనిచేసిన కార్యకర్తలనే అభ్యర్థులుగా ఎంపిక చేసి ఎన్నికల్లో నిలబెడతామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాల్లో భాగంగా రాష్ట్రంలోనే తొలిసారి ఖమ్మం అసెంబ్లీ నియోజవర్గ స్థాయి సమావేశాన్ని మంత్రి తుమ్మల ఆదివారం నిర్వహించారు. నగరంలో జరిగిన ఈ సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే స్థానిక ఎన్నికలు నిర్వహించనుందని తెలిపారు. ముందుగా మండల స్థాయి ఎన్నికలు, ఆ తర్వాత పంచాయతీ ఎన్నికలు కేవలం పదిరోజుల షెడ్యూల్ వ్యవధిలోనే పూర్తి చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ప్రాణాలను పణంగాపెట్టి కాంగ్రెస్ పార్టీని గెలిపించిన కార్యకర్తలే స్థానిక సంస్థల కుర్చీలో కూర్చుంటే ప్రభుత్వానికి, పార్టీకి గౌరవం దక్కుతుందన్నారు. అధికారం లేనప్పుడు పోలీసు లాఠీదెబ్బలు, కేసులతో జైళ్లకు వెళ్లి ప్రాణాలను పణంగా పెట్టి కార్యకర్తలే పార్టీని కాపాడారని గుర్తుచేశారు. ప్రజల మద్దతు ఉన్న నిజమైన కార్యకర్తలకు తప్పకుండా పోటీచేసే అవకాశం లభిస్తుందన్నారు. ఒకవేళ ఎక్కడైనా అనివార్య కారణాలతో అవకాశం దక్కకపోయినా పార్టీకి నిబద్ధతతో పనిచేయాలన్నారు. ఈ ఎన్నికల్లో ఎక్కడైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అక్కడ ప్రత్యర్థులు గెలిచే అవకాశం ఉంటుందన్నారు. అలాంటివారు ప్రభుత్వ కార్యక్రమాలను సజావుగా సాగనీవరన్నారు. ఈ విషయాన్ని పార్టీ శ్రేణులు దృష్టిలో ఉంచుకోవాలన్నారు. సొంత అజెండాతో క్రమశిక్షణ తప్పి పార్టీకి నష్టం చేసేవారిపట్ల కార్యకర్తలు, నాయకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తల్లిలాంటి పార్టీకి ద్రోహం చేసే వారిపై పార్టీ తప్పక చర్యలు తీసుకుంటుందన్నారు. అలాంటివారు తాత్కాలికంగా లబ్ధిపొందినా దీర్ఘకాలం వారు రాజకీయాల్లో కొనసాగలేరన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఆశించి దక్కని వారిని కాంగ్రెస్ పార్టీ ఎంపీ స్థానాల్లో నిలబెట్టి గెలిపించుకుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఎక్కడైనా ఎవరికైనా అవకాశం రాకపోతే పార్టీ వారికి మరో రూపంలో అవకాశం కల్పించి న్యాయం చేస్తుందన్నారు. జిల్లా కాంగ్రెస్‌తో సంబంధం లేకుండా కొందరు తామే పార్టీ ఇన్‌చార్జ్‌లమని చెప్పుకుంటున్నారని, అటువంటి వారిపట్ల కూడా చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో పార్టీ బాధ్యత తీసుకున్న నాయకులు, పరిశీలకులు కూడా కష్టపడే కార్యకర్తలను, ప్రజాభిమానం ఉన్న నాయకులను గుర్తించాలని, ప్రజా నిర్ణయం, పార్టీ నిర్ణయం సమిష్టిగా ఉన్నప్పుడే స్థానిక సంస్థల్లో నూటికి నూరుశాతం ఫలితాలు సాధించగలుగుతామని మంత్రి తుమ్మల తెలిపారు.

గెలుపు బాధ్యత మీది.. అభివృద్ధి బాధ్యత నాది

గత ఏడాదికాలంలో ఖమ్మం నియోజకవర్గంలో రూ.1,400కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేసినట్లు మంత్రి తుమ్మల వివరించారు. నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత తాను చూసుకుంటనని, స్థానిక ఎన్నికల్లో గెలుపు బాధ్యతను స్థానిక నాయకులు, కార్యకర్తలు చూసుకోవాలని మంత్రి సూచించారు. ఖమ్మంలో (మిగతా 6వ పేజీలో)

- జాతీయ, రాష్ట్రీయ రహదారుల వెంట మద్యం దుకాణాలు
- ప్రధాన రహదారులపై ఐదు వరుసల్లో వాహనాల పార్కింగ్
- నగరంలో మందుబాబులతో తీవ్రంగా ట్రాఫిక్ సమస్యలు
- పలు ప్రాంతాల్లో బిజీరోడ్లపై ఇష్టారాజ్యంగా పార్కింగ్
- మామూళ్లమత్తులో సంబంధిత అధికారులు



నగరంలోని ఓ లిక్కర్ మార్ట్ వద్ద రోడ్డుపైనే పార్కింగ్ చేసిన వాహనాలు

రోడ్డు పక్కనే మద్యం అడ్డా

ఖమ్మం సంక్షేమ విభాగం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం రూ.లక్షల కోట్లతో నిర్మించిన రహదారులు మద్యపాన కేంద్రాలుగా మారుతున్నాయి. హైదరాబాద్, రాజమండ్రి జాతీయ రహదారితో పాటుగా ఇల్లెందు ఖమ్మం, ఖమ్మం బోనకల్, ఖమ్మం నేలకొండపల్లి, ఖమ్మం వరంగల్, ఖమ్మం మహబూబాబాద్ రాష్ట్రీయ రహదారుల వెంట యదేశ్చగా మద్యం దుకాణాలు ఏర్పాటుకు ఎక్సైజ్‌శాఖ అధికారులు అనుమతులు జారీ చేస్తున్నారు. లైసెన్స్‌లు పొందే సమయంలో ఒక ప్రాంతంలో మద్యం దుకాణాలకు ప్రాంతాలను చూపించి తర్వాత బడి, గుడి లేకుండా రహదారుల వెంట మద్యం (మిగతా 6వ పేజీలో)

‘తాతల’నాటి బ్యాచ్..!

- 50 ఏళ్ల క్రితం చవుదుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
- ముదిగొండ, కల్లూరులో స్నేహ పరిమళాలు
- సీనియర్లకు సన్మానం



ముదిగొండలో సమావేశమైన పూర్వ విద్యార్థులు

ముదిగొండ/ కల్లూరు, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ఐదు దశాబ్దాల క్రితం కలిసి చదువుకున్న వారంతా ఒక్క చోట కలుసుకున్నారు. మనవలు, మనవరాళ్లతో ఆడుకుంటూ స్నేహితులతో సమ్మేళనం నిర్వహించారు. ముదిగొండ జడ్పీ ఉన్నత పాఠశాలలో 1974నుంచి 1990వరకు చదువుతున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం వెంకటాపురం గ్రామంలోని ఆర్కే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. కల్లూరు మండల పరిధిలోని చిన్నకోరుకొండిలో 1960-1974 మధ్య చదివిన వారు ఒక్క చోట కలిశారు. 70 నుంచి 80 సంవత్సరాలకు పైగా వయస్సు గల పాఠశాల విద్యార్థులు సుమారు 100 మందికి పైగా విచ్చేశారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు, సామినేని నాగేశ్వరరావు, ఓగినాటి శ్రీను, కుటుంబరావు, వడ్డెం రవీందర్, మల్లెల శంకర్‌రావు, కమర్తపు మురళీ, యలమద్ది నాగేశ్వరరావు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డు ప్రిన్సిపాల్ ఈవూరి నరిసింహారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 80 సంవత్సరాల వయస్సు గల సీనియర్ విద్యార్థులైన ఈవూరి నరిసింహారావు, వడ్లమూడి రాధకృష్ణమూర్తి, డాక్టర్ పసుమర్తి పుల్లారావు, పి నరిసింహారావు, శ్రీముఖచారిని శాలువాలతో సన్మానించారు.



చిన్నకోరుకొండి పాఠశాలలో సీనియర్ విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

క్యాబేజీ సాగును పరిశీలించిన మంత్రి

దమ్మపేట, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): మల్లారం వ్యవసాయ క్షేత్రంలో సాగు చేసిన క్యాబేజీ పంటను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ఉదయం పరిశీలించారు. తుమ్మల వ్యవసాయక్షేత్రంలో నాలుగు రకాల క్యాబేజీ సాగుతో పాటు ట్రయిల్ వెరైటీగా రకంగా క్యాప్సికం, బీన్స్ పంటలను సాగు చేశారు. నాణ్యమైన దిగుబడులు సాధించేందుకు మల్చింగ్ పద్ధతిలో ఈపంటలను సాగు చేస్తున్నారు. సాగుపై సిబ్బందికి తుమ్మల పలు సూచనలు చేశారు. క్యాబేజీ పంటతో పాటుతో పలు రకాల మిర్చి సాగును చేస్తూ వ్యవసాయ శాఖ మంత్రిగా తుమ్మల రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన వెంట కాసాని నాగప్రసాదు, మంగేశ్వరరావు ఉన్నారు.



వ్యవసాయక్షేత్రంలో క్యాబేజీ పంటను పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల

రేపటి నుంచి చిరుమళ్ల జాతర



భక్తి శ్రద్ధలతో వనదేవతను తీసుకొస్తున్న దృశ్యం (ఫైల్)

- ఐదు రోజులపాటు జనాలతో నిండనున్న అటవీ ప్రాంతం
- పూజలందుకోనున్న సమ్మక్క సారలమ్మ
- తెలంగాణ, ఆంధ్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి రానున్న భక్తులు
- జాతరకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్న చందా వంశీయులు
- తొలిసారిగా చొరవ చూపిన ఐటీడీఏ అధికారులు

కరకగూడెం, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): కరకగూడెం మండల పరిధిలోని చిరుమళ్ల గ్రామంలో కొలువు తీరిన సమ్మక్క, సారలమ్మ జాతర ఈనెల 11వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. జాతర మహోత్సవం 15వ తేదీన వన దేవతలను గుట్టకు చేర్చడంతో ముగుస్తుంది. చందా వారి కుటుంబంలో వెలసిన సమ్మక్క, సారలమ్మ.. కొన్ని సంవత్సారాల క్రితం తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో స్థిర నివాసం ఏర్పర్చుకున్నారు. చందా వారి కుటుంబీకులు ఆడపడుచులుగా కొలుస్తూ మేడారం మహా జాతర అయిన సంవత్సరానికి ఇక్కడ సమ్మక్క, సారలమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.

ఐదు రోజులపాటు వేడుకలు

చిరుమళ్లలో 11వ తేదీన మంగళవారం మండె మెలుగు, దేవతలకు కుంకుమ పూజలు, అభిషేకాలతో జాతరను ప్రారంభిస్తారు. 12వ తేదీన సమ్మక్కను గుడికి చేర్చుతారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం పర్షిక వంశీయుల ఎదిర గద్దెల నుంచి పగిడిద్ద రాజును గుడికి చేర్చుతారు. కాగా తొలిసారిగా ఈ ఏడాది పగిడిద్ద రాజును ఎదిర గద్దెల నుంచి తీసుకు వస్తున్నారు. 13వ తేదీన తల్లి దేవత గుట్ట నుంచి సారలమ్మను గుడికి చేర్చుతారు. రాత్రి 1:30 గంటలకు పగిడిద్దెరాజు, సమ్మక్కకు కల్యాణం నిర్వహిస్తారు. 14వ తేదీన శుంకు పండుగ సందర్భంగా భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. 15వ తేదీన గుడి నుంచి తల్లి దేవతను గుట్టకు తరలిస్తారు. ఈ సమ్మక్క, సారలమ్మ జాతరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు అధికంగా రానున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు చెబుతున్నారు. జాతరకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.



గద్దెలపై వనదేవతలు (ఫైల్)

తొలిసారిగా అధికారుల చొరవ

వందల సంవత్సరాలుగా చందా వంశీయుల ఆరాధ్యదైవం అయిన సమ్మక్క, సారలమ్మ జాతర మహోత్సవం చిరుమళ్ల, చందా వారి గుంపు ఆలయ కమిటీ, చందా వంశీయులు సొంత ఖర్చులతో రెండేళ్లకు ఒకసారి నిర్వహించేవారు. కానీ ఈ పర్యాయం జాతర ఐటీడీఏ పీవో చొరవతో అధికారికంగా జరగనుంది. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ఇటీవల సమ్మక్క సారలమ్మ ఆలయంను భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ సందర్శించి ఇక్కడ జరిగే జాతర వివరాలు తెలుసుకున్నారు. జాతర సమయం దగ్గర పడుతున్న సమయంలో జాతరకు కావల్సిన వివరాలు తెలుసుకుని అధికారులతో సమీక్ష నిర్వహించి త్వరగతిన పనులు చేయిస్తున్నారు. ఇప్పటికే ఆలయం వద్ద గద్దెలు, విద్యుత్ లైన్లు, పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

జాతరను ప్రభుత్వం నిర్వహించాలి



చందా లింగయ్య దొర, మాజీ ఎమ్మెల్యే

చందా వంశీయుల ఆడపడుచుగా కొలుస్తున్న సమ్మక్క, సారలమ్మ తల్లులు 200 ఏళ్ల క్రితం చిరుమళ్లలో కొలువు తీరారు. పెద్ద మేడారం జాతర తర్వాత ఏడాది ఇక్కడ జాతర జరుగుతుంది. ప్రభుత్వం గుర్తించి అధికారికంగా లాంఛనాలతో జాతరను నిర్వహించాలి.

మూడు రాష్ట్రాల నుంచి లక్షల్లో భక్తులు



ఆలయ పూజారి చందా వీరయ్య

రెండేళ్లకు ఒకసారి ఇక్కడ జరిగే జాతర మహోత్సవానికి తెలంగాణ, ఆంధ్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిసా రాష్ట్రాల నుంచి ఒడ్డెలు, పడిగెలు, భక్తులు లక్షల్లో ఇక్కడ జరిగే సమ్మక్క, సారలమ్మ జాతర మహోత్సవానికి రెండు రోజుల ముందు నుంచే వస్తారు. జాతర ఏర్పాట్లు పీవో ఆదేశాల మేర అధికారులు టెంట్లు, విద్యుత్, తాగునీరు, ఆలయ మరమ్మతులు చేపడుతున్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ ఆధీనంలో జరిపించాలి.

రామయ్యకు అభిషేకం, సువర్ణ పుష్పార్చన



భద్రాచలం ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో ఆదివారం మూలవరులకు ప్రత్యేక అభిషేకం ఆర్జిత సేవగా నిర్వహించారు అలాగే సువర్ణ పుష్పార్చన, సహస్ర నామార్చన సైతం నిర్వహించారు. ఇదిలా ఉండగా రామయ్యకు నిత్యం నిర్వహించే నిత్యకల్యాణాన్ని సంప్రదాయబద్ధంగా వైదిక సిబ్బంది నిర్వహించారు. ఈ సమయంలో అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

నాగచంద్రరావుకు కేయూ డాక్టరేట్



మధిర రూరల్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): మధిర మండలం దెందుకూరు గ్రామానికి చెందిన పగిడిపల్లి నాగచంద్రరావుకు కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ డాక్టరేట్ ప్రకటించారు. ట్రీస్ట్ విత్ ఇండియా ఏస్టడీ నైపాల్స్ ఇండియా ట్రావేలాగ్స్ అనే అంశంపై నాగచంద్రరావు విభాగ విశ్రాంత ఆచార్యులు జి.దామోదర్ పర్యవేక్షణలో డాక్టరేట్ పొందారు. ప్రస్తుతం నాగచంద్రరావు మంచిర్యాల జిల్లా చెన్నూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. నాగచందర్‌రావును గ్రామస్థులు అభినందించారు.

ముందుకు సాగని రహదారి పనులు

క్రషర్ల మూతతో కంకర కరువు.. దుమ్ముతో జనం అవస్థలు

వైరా, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): వైరాలో అతి కీలకమైన మధిర-జగ్గయ్యపేట రోడ్డు అభివృద్ధి పనులు ఏడాది కాలం నుంచి కొనసాగుతూనే ఉన్నాయి. ఈ రోడ్డు నిర్మాణం నత్తనడకను మరిపింపజేస్తుంది. గత ఏడాది ఫిబ్రవరిలో ఈ రోడ్డు నిర్మాణానికి అనుమతులు వచ్చినప్పటికీ పనుల నిర్వహణలో తీవ్ర జాప్యం జరుగుతుంది. దానికి తోడు గతనెలరోజుల నుంచి జిల్లాలో ఉన్న కంకర క్రషర్లు పనిచేయకపోవడంతో ఈ రోడ్డు నిర్మాణం నిలిచిపోయింది. ఇప్పటికే కొన్నినెలల కిందట రోడ్డు అభివృద్ధి కోసం గతంలో ఉన్న బీటీ రోడ్డును తవ్వేశారు. దాని స్థానంలో కొంత దూరం వెట్‌మిక్స్ మరికొంత దూరం మట్టిని నింపారు. అయితే కంటితుడుపుగా మాత్రమే ఉదయం, సాయంత్రం వేళల్లో వాటర్‌క్యూరింగ్ చేస్తున్నారు. మిగిలిన సమయాల్లో వాటర్‌క్యూరింగ్ లేక వేలాది వాహనాల టైర్ల వెంట విపరీతంగా దుమ్ము లేస్తూ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. ఈ దుమ్ముతో ప్రయాణీకులు, స్థానికులు హడలిపోతున్నారు.



అసంపూర్తిగా ఉన్న రహదారి నిర్మాణం

రూ.12కోట్లతో రోడ్డు అభివృద్ధి పనులు..

రూ.12కోట్లతో 1.8కిలోమీటర్ల దూరం మధిర-జగ్గయ్యపేట రోడ్డు అభివృద్ధిని చేపట్టారు. ప్రస్తుతం ఉన్న రెండు వరుసల రోడ్డును నాలుగు వరుసలతో డివైడర్లు, సెంట్రల్ లైటింగ్, డ్రెయినేజీ నిర్మాణాలు చేపట్టారు. అయితే ఇందిరమ్మ కాలనీ నుంచి ఈ పనులు మొదలయ్యాయి. ఈ కాలనీ నుంచి వ్యవసాయ మార్కెట్ యార్డు వరకు రెండు, మూడునెలల కిందటే గ్రావెల్, వెట్‌మిక్స్ వేశారు. మార్కెట్‌యార్డు నుంచి సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల వరకు బీటీ రోడ్డు తవ్వి దాని స్థానంలో మట్టిని నింపారు. అయితే దానిపైన వెట్‌మిక్స్ వేయాల్సి ఉంది. జిల్లాలోని కంకర తయారు చేసే క్రషర్ల యజమానులకు, మైనింగ్‌శాఖకు మధ్య తలెత్తిన సమస్యతో క్రషర్లన్నీ మూతపడ్డాయి. కంకర కొరత ఏర్పడింది. ఫలితంగా ఈ రోడ్డు నిర్మాణం నిల్చిపోయింది. అడపాదడపా మట్టి పోసి రోలింగ్ చేయడం మినహా పనులు ముందుకు సాగడం లేదు. ఇప్పటికే రూ.40లక్షలతో కరెంట్ స్తంభాల సిఫ్టింగ్ చేశారు. ఈ రోడ్డు అడుగుభాగంలో రెండువైపులా దాదాపు రెండున్నర కిలోమీటర్ల దూరం మునిసిపాలిటీకి చెందిన మంచినీటి పైపులైన్లు ఉన్నాయి. రెండువైపులా కొత్తగా పైపులైన్ల నిర్మాణానికి రూ.35లక్షలు ప్రతిపాదనలకు ఆమోదం కూడా లభించింది. ఇంకా 500మీటర్లు రోడ్డు పనులు ముట్టుకోలేదు. మొత్తంగా ఏడాది నుంచి ఈ నిర్మాణం నత్తనడకను మరిపిస్తూ సాగుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు తగు చర్యలు తీసుకొని వైరాకు పక్కనే ఉన్న ఏపీలోని సరిహద్దుల్లో కంకర అందుబాటులో ఉన్నందున అక్కడి నుంచి మెటీరియల్ తెచ్చి పనులను త్వరితగతిన పూర్తిచేయించాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు ఈ విషయమై స్పందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



దుమ్ము లేస్తున్న దృశ్యం

నాకు న్యాయం చేయండి

పోలీసులను కోరిన యువతి.. సెల్ఫీ వీడియో విడుదల

భద్రాచలం, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం పట్టణంలోని మెడికల్ కాలనీకి చెందిన భరణి వెంకట కార్తీక్ అనే యువ న్యాయవాది తనను పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసంచేశాడని పోలీసులకు ఫిర్యాదుచేసిన యువతిని తానే అని ఎట్టకేలకు సదరు యువతి ఆదివారం ఒక సెల్ఫీ వీడియోను విడుదల చేసింది. అందులో తనకు కార్తీక్‌తో పరిచయం ఎలా ఏర్పడింది? తనను పెళ్లిచేసుకుంటానని ఎలా మోసం చేసింది లాంటి అంశాలను వివరించింది. భద్రాద్రి ఎస్పీ సూచనమేరకు భద్రాచలం పట్టణ పోలీసులను సంప్రదించి జరిగిన విషయాన్ని వివరించినట్లుగా తెలిపింది. ఈ సమయంలో కార్తీక్ వ్యవహరించిన తీరు పెద్దలకు సైతం తెలుపగా కార్తీక్ మొహంచాటేసి వ్యవహరిస్తుండటంతో ఈ నెల 4న పట్టణ పోలీసు స్టేషన్‌లో లిఖితపూర్వక ఫిర్యాదు చేశానన్నారు. దీంతో పోలీసులు కేసునమోదుచేశారని తెలుసుకొని కార్తీక్ పరారైనాడని వీడియోలో పేర్కొంది. తనకు న్యాయంచేయాలని ఆమె సెల్ఫీ వీడియోలో కోరింది.

స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి



(5వ పేజీ తరువాయి)

మన్నేరు వరద నివారణకు రూ.700కోట్లు, ఖానాపురంనుంచి వరద మళ్లింపునకు రూ.250కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. మరో రూ.200కోట్లు కేటాయిస్తే వరద ముంపు ఉండదన్నారు. హైదరాబాదు తర్వాత ఖమ్మంలో భారీగా రింగ్‌రోడ్డు నిర్మాణమవుతోందని తెలిపారు. దాంతో ఖమ్మం నగరానికి ట్రాఫిక్ సమస్య ఉండదన్నారు. ఎన్నికల ముందు చెప్పినట్టుగా ప్రస్తుతం ప్రగతి ఖమ్మం ప్రశాంతంగా ఉందన్నారు. ఖమ్మంలో దేశానికి మోడల్‌గా వ్యవసాయ మార్కెట్ నిర్మించబోతున్నామని తెలిపారు. స్థానిక సంస్థల విజయంతో కాంగ్రెస్ పార్టీకీ, రాష్ట్ర ప్రభుత్వానికి మరింత బలం చేకూర్చాలన్నారు. ఇందుకోసం ఇప్పటి నుంచే కార్యకర్తలు, నాయకులు స్థానిక పోరుకు దిగాలని విజ్ఞప్తిచేశారు. ప్రభుత్వం చేసిన అబివృద్ధి, సంక్షేమాన్ని ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. సమావేశంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కొంత మంది జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి రాకుండా క్యాంపు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ తాము కాంగ్రెస్ వారిమని చెప్పుకుంటున్నారని, తామే లోకలశ్ ఇన్‌చార్జులమని పోలీసు అధికారులకు ఫోన్లు చేస్తున్నారని, అలాంటి వారిపట్ల పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంకా తాము ఎవరినీ ఇన్‌చార్జులుగా నియమించలేదన్నారు. స్థానికల ఎన్నికల్లో పార్టీకి ద్రోహం చేసే వారిని పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టదన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటగా స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం చేస్తూ ఖమ్మం నియోజకవర్గంలో కార్యకర్తల సమావేశం నిర్వహించడం స్ఫూర్తిదాయకమన్నారు. సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమాజోహరా, మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, కమర్తపుమురళి, సాధురమేష్‌రెడ్డి నలమల వెంకటేశ్వరరావు, గుత్తా వెంకటేశ్వరరావు, చోటే బాబా, తాతా రఘురాం, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపక్కనే మద్యం అడ్డా

(5వ పేజీ తరువాయి)

దుకాణాలకు ఎక్సైజ్‌శాఖ అధికారులు అనుమతులు జారీ చేస్తున్నారు. ముఖ్యంగా ఖమ్మం నగరంలో మద్య దుకాణాల వద్ద తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

ఖమ్మం నగరంలోని ఓ స్టేడియం ఎదురుగా ఉన్న మద్యమార్టు వద్ద మద్యం కొనుగోలుదారులు ప్రధాన రహదారిపైనే వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. దాంతో తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కూతవేటు దూరంలోనే పోలీసుస్టేషన్ ఉన్నా కూడా పోలీసులు స్పందించటం లేదని విమర్శలు వెలువడుతున్నాయి. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ఇల్లెందు వెళ్లే రహదారిలో యూటర్న్ వద్ద మద్యం దుకాణాలు ఉండడంతో ప్రధాన రహదారిపై నాలుగు వరుసల్లో వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. దాంతో రాత్రి వేళల్లో ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తి గొడవలు జరుగుతున్నాయి. కొన్ని సందర్భాల్లో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే ఖానాపురం అంజనేయ స్వామి ఆలయం వద్ద బార్ అండ్ రెస్టారెంట్‌కు ఎక్సైజ్‌శాఖ అనుమతి జారీ చేయటంతో అక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తి తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రాపర్తి సెంటర్‌లో మద్యం “హార్టుకు అనుమతి ఇవ్వడంతో పాటు ఆ ప్రాంతంలో వరసగా వైన్స్, బార్లు ఉండటంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రాపర్తినగర్ సెంటర్‌లో రాత్రి 7గంటల తర్వాత సాధారణ ప్రజలు నిలబడాలంటేనే భయపడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మద్యం దుకాణాల కోసమే ఖమ్మం నగరంలో రహదారులు నిర్మించారా అని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఈ విషయంపై ‘ఆంధ్రజ్యోతి’ జిల్లా ఎక్సైజ్ పర్యవేక్షకుడు నాగేంద్రరెడ్డిని వివరణ కోరగా మద్య దుకాణాల వద్ద రహదారులపై వాహనాలు పార్కింగ్ చేయకుండా సోమవారం నుంచి స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి చర్యలు తీసుకుంటామన్నారు. నిభందనల మేరకు మద్యం దుకాణాలకు వచ్చే వారికి పార్కింగ్ ప్రదేశం చూపించాల్సిన బాధ్యత వ్యాపారులపై ఉందన్నారు.



రహదారిపై అడ్డదిడ్డంగా వాహనాలు

లోకల్ బది‘లీలలు’!

(5వ పేజీ తరువాయి)

ప్రారంభించారు. అందుకోసం కొందరు రాజకీయ నేతలతో సిఫారసులు సైతం చేయించుకున్నారన్న విమర్శలున్నాయి. అలా గతంలో సింగరేణి నుంచి పెనుబల్లి, ఎర్రుపాలెం నుంచి పెనుబల్లి, వేంసూరు నుంచి ముదిగొండ, కల్లూరు, కొణిజర్ల ప్రాంతాలకు తిరిగి డిప్యూటేషన్ల పేరుతో అదే మండలాలకు బదిలీ చేయించుకున్నట్లు తెలిసింది. అలా బదిలీ జరిగిన మూడు నెలల్లోనే సుమారు వంద మంది వరకు డిప్యూటేషన్ల పేరుతో తిరిగి అదే మండలాలకు, లేదా తమ స్వస్థలాలకు దగ్గరగా ఉండే మండలాలకు బదిలీ చేయించుకున్నట్టు తెలిసింది. ఒకేసారి సుమారు 40మంది వరకు డిప్యూటేషన్ల రూపంలో బదిలీ అవడం గమనార్హం.. అయితే ఆయా డిప్యూటేషన్లకు సంబంధించి ఒక్కొక్కరిదీ ఒక్కో కారణంగా చూపించినట్టుగా ప్రచారం జరుగుతుండగా కారణం ఏదైనా సిఫారసు ఉన్నా కూడా కొందరు అధికారులు అందినకాడికి దండుకుని ఆయా డిప్యుటేషన్లకు ఒకే చెప్పారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అస్తవ్యస్తంగా పల్లె పాలన

వార్షిక ఏడాదికి మధ్యలో డిప్యుటేషన్ల పేరుతో ఇష్టారీతిగా బదిలీలు జరుగుతుండడంతో పల్లెల్లో పాలన అస్తవ్యస్తంగా మారుతోంది. అసలే సర్పంచ్‌ల పదవీకాలం ముగిసి పాలకవర్గాలు లేక సమస్యలతో కొట్టు మిట్టాడుతున్న పంచాయతీలకు కార్యదర్శుల స్థానచలనాలు పెద్ద తలనొప్పిగా మారింది. కొందరు కార్యదర్శులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలకు అందుబాటులో ఉండటం లేదన్న ఆరోపణలున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ గతంలో పనిచేసిన వారు తిరిగి అదే మండలాల్లో ఉండటం కూడా ఇబ్బందికరమైన వ్యవహారాలకు తావిచ్చేలా ఉంది. అయితే అంత పెద్ద మొత్తంలో డిప్యుటేషన్లు ఎలా చేశారన్నది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. కాగా ఇది ఉన్నతాధికారులకు తెలిసే జరిగిందా లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో.. విషయాన్ని కొందరు యూనియన్ నేతలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు చర్చ జరుగుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దానిపై విచారణ నిర్వహించాలని, ఒకవేళ ఆయా డిప్యుటేషన్ల వ్యవహారం అక్రమంగా జరిగితే రద్దు చేయాలన్న డిమాండ్ వినిపిస్తోంది.

నరమేధంలా బీజాపూర్ ఎన్‌కౌంటర్: పోటు

ఖమ్మం సంక్షేమ విభాగం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్ నరమేధంగా సాగిందని, ఒకేసారి 31మంది మావోయిస్టులను పోలీసులు కాల్చి చంపారని సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి సంఘటనలు జరగడం పౌరహక్కులను హరించటమేనన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌ను ఆయన ఖండించారు. ఈ మేరకు ఆదివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఎన్‌కౌంటర్‌లో మృతులసంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు. ఆపరేషన్ ‘కగార్’ పేరుతో విదేశీ శత్రువుల మీద యుద్ధం ప్రకటించిన రీతిలో గిరిజన ప్రాంతాలపై పోలీసులు మారణకాండ జరుపుతున్నారని ఆరోపించారు. మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు చేపట్టి అడవులను జల్లెడ పట్టి కనిపించిన వారిని చంపుతున్నారని ఆరోపించారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన వారిలో ఆదివాసీ గిరిజనులు కూడా ఉన్నారని తెలిపారు. ఆర్థిక, సామాజిక, భూమి, వేతనాలు, పీడన వంటి సమస్యల కారణంగానే మావోయిస్టులు పుట్టుకొచ్చారని, వారి సమస్యలను పరిష్కరించకుండా ఇలా ఎన్‌కౌంటర్ చేయటం ఫాసిస్ట్ ప్రభుత్వ విధానంగా ఆరోపించారు. కమ్యూనిస్టులను, ఎర్రజెండాను కేంద్ర ప్రభుత్వం శత్రువులుగా చూస్తోందని విమర్శించారు. అంబాని, అదానీలకు రెడ్‌కార్పెట్ వేసి వారి ప్రయోజనాల కోసం బీజేపీ ప్రభుత్వం పనిచేస్తోందని ఆరోపించారు.

చట్టబద్ధ దత్తతతో సమస్యలుండవు

దత్తత వెళ్లిన పిల్లలపై శిశు సంక్షేమశాఖ పర్యవేక్షణ .

అక్రమ దత్తత నేరం, భవిష్యత్తులో అవస్థలు

జిల్లాలో పెరుగుతున్న అక్రమ దత్తత కేసులు

ఖమ్మం ఖానాపురంహవేలి, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లాలో అక్రమ దత్తత కేసులు రోజుకొకటి వెలుగులోకి వస్తోంది. జిల్లా అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, చైల్డ్‌లైన్, బాలల అభివృద్ధి తదితర శాఖల సమన్వంతో గ్రామాల్లో, పట్టణాల్లో బాల్య వివాహాలు, అక్రమ దత్తతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ కొందరిలో మార్పు కానరావడంలేదు. జిల్లాలో బాల్యవివాహాలు, అక్రమ దత్తత, తదితర కేసులు సుమారు 17 వందల వరకు వచ్చాయంటే పరిస్థితి అర్థమవుతోంది. ఇవి కేవలం సీడబ్ల్యూసీ పరిధిలోకి వచ్చిన కేసులు మాత్రమే. రాని కేసులు ఇంకా ఎక్కువగానే ఉంటాయి. జిల్లాలో పిల్లల దత్తత కోసం మొత్తం దరఖాస్తులు 97 రాగా, గత రెండేళ్ల నుంచి 32 దరఖాస్తులు వచ్చాయి. గత రెండు సంవత్సరాల నుంచి బాల్యవివాహాలకు సంబంధించి 118 కేసులు, నమోదు చేసిన అధికారులు 2021 నుంచి నేటి వరకు పిల్లల కోసం దరఖాస్తు చేసుకున్న14 మందికి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దత్తత ద్వారా పిల్లలను అందజేశారు. సంతానం కలగని దంపతుల కోరికను తీర్చేందుకు గాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిల్లల దత్తత ఇచ్చే ప్రక్రియను సులభతరం చేశాయి. గతంలో అమలులో ఉన్న మాన్యువల్ పద్ధతికి స్వస్తి పలికి ఆన్‌లైన్ విధానాన్ని తీసుకొచ్చింది. దీంతో చట్ట ప్రకారం పిల్లలను దత్తత తీసుకునేందుకు దంపతులు అడుగులు వేస్తున్నారు. దత్తతపై ఐసీడీఎస్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సామాజిక వేత్తలు దంపతులకు అవగాహన కల్పిస్తున్నారు. ఆన్‌లైన్ పద్ధతిలో దత్తతకు అవకాశం ఉండడంతో జిల్లాలో ఎంతోమంది దంపతులు పిల్లల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఇతర దేశాల్లో స్థిరపడిన వారు, జిల్లా వాసులూ ఉన్నారు. పిల్లల దత్తతకు కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ ఏజెన్సీ, లేదా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని ఆన్‌లైన్ వెబ్‌సైట్లలో వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. దత్తతపై ఎలాంటి సమాచారం కోసమైనా జిల్లామహిళ శిశు సంక్షేమశాఖ కార్యాలయంలో సంప్రదించవచ్చు.

పిల్లలను దత్తత తీసుకోనేందుకు నియమాలు

పిల్లలను దత్తత తీసుకునే దంపతులు లేదా దత్తత తీసుకునే వ్యక్తి కచ్చితంగా ప్రభుత్వ నియమాలు పాటించాలి. దత్తత తీసుకునేవారి పుట్టిన తేదీ ధ్రువపత్రాలు, నివాస ధ్రువపత్రాలు, కరెంట్ బిల్లు, ఆదాయానికి సంబంధించిన పే స్లిప్స్, దత్తత తీసుకునే వారికి దీర్ఘకాలిక వ్యాధులు లేవని రుజువు చేసే వైద్యపరీక్షల పత్రాలు, దంపతుల వివాహ ధ్రువీకరణ పత్రాలు కచ్చితంగా అందించాలి. ఒంటరి స్త్రీలు మగ, ఆడ పిల్లల్లో



ఎవరినైనా దత్తత తీసుకోవచ్చు. మగవారు మాత్రం కేవలం మగపిల్లలనే దత్తత తీసుకోవాలి. ముగ్గురు అంతకంటే ఎక్కువ పిల్లలు ఉంటే వారికి దత్తత వర్తించదు.

అక్రమ దత్తత అనర్థాలకు మూలం

అక్రమ పద్ధతిలో పిల్లల దత్తత మున్ముందు సమస్యలను తీసుకువస్తుంది. అక్రమ పద్ధతిలో దత్తత తీసుకుంటే పిల్లలపై ప్రభుత్వ పర్యవేక్షణ ఉండదు. ఒకవేళ కుటుంబంలో పొరపొచ్చాలు వచ్చినా, దత్తత తీసుకున్న ఆ జంటకు తర్వాత పిల్లలు పుట్టడం, దత్తత వచ్చిన పిల్లలపై ప్రేమ తగ్గడం, లేదా దంపతులు విడిపోవాల్సిన సందర్భాలు ఏర్పడినప్పుడు పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుంది. కన్నప్రేమకు దూరమైన పిల్లలు పెంచుకుంటున్న తల్లిదండ్రులకు దూరమవుతారు. మానసిక సమస్యలు తలెత్తవచ్చు. అది జీవితంపై ప్రభావం చూపవచ్చు. ప్రైవేటు వ్యక్తులు, మధ్యవర్తుల ద్వారా దత్తత తీసుకోవడం మరింత ప్రమాదం. పెద్దల తప్పిదాలకు అభం శుభం తెలియని చిన్నారులు బలికావాల్సి వస్తుంది.

దత్తతకు వెళ్లిన పిల్లలపై పర్యవేక్షణ

దత్తతకు వెళ్లిన పిల్లలపై పర్యవేక్షణ తప్పనిసరిగా ఉంటుంది. దత్తతకు వెళ్లిన పిల్లల క్షేమ సమాచారాన్ని ఎప్పటికప్పుడు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు తెలుసుకుంటారు. గ్రామీణ ప్రాంతాలలో నేటికీ బాల్య వివాహాలు, అక్రమ దత్తత ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. అధికారుల దృష్టికి వచ్చిన బాల్యవివాహాలను వారు అడ్డుకుంటూ తల్లిదండ్రుల పైన చర్యలు తీసుకుంటూ అవగాహన కల్పిస్తూ ఉన్నప్పటికీ ఇలాంటి ఘటనలు మనం తరచూ చూస్తూనే ఉన్నాం. నేడు గ్రామాలతోపాటు పట్టణాల్లో కూడా అక్రమ దత్తత కేసులు కూడా పెరుగుతుండటంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. చట్టబద్ధం కాని అక్రమ దత్తతను తీసుకోవడం మూలంగా ఆ దత్తత ఇవ్వబడిన పిల్లలు చట్టపరంగా తమకు రావాల్సిన హక్కులను కోల్పోయే ప్రమాదం ఉంటుంది. ఖమ్మం నగరంలోని ఓ మహిళ తనకు పుట్టిన రెండు రోజులకే ఆ పసికందును మరోకరికి అక్రమ మార్గాన అందించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై అధికారులు కేసు నమోదు చేసి వివరాలు సేకరించి ఆ పసికందును మళ్లీ తల్లికే అప్పగించారు.

దత్తతపై అవగాహన కల్పిస్తున్నాం

రాంగోపాల్‌రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి

పిల్లలు లేని దంపతులకు ప్రభుత్వ షరతులతో పిల్లలను అందించేందుకు ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. అక్రమ పద్ధతిలో పిల్లలను తీసుకుంటే చట్ట ప్రకారం చెల్లదని అలా చేసిన వారిపై కేసులు నమోదు చెయ్యబడతాయని వివరించడం జరుగుతుంది. ఎక్కడైనా అక్రమ దత్తత జరిగినట్టు తెలిన వెంటనే మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల అభివృద్ధి అధికారులు, చైల్డ్‌లైన్ సిబ్బంది వెంటనే వెళ్లి వివరాలు సేకరించి వారిపై కేసులు నమోదు చేసి చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ ముందు ప్రవేశపెడుతాం.

క్రైం సమాచారం

బుల్లెట్ కొనివ్వలేదని యువకుడి ఆత్మహత్య

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): బుల్లెట్ బండిని కొనివ్వలేదని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన అశ్వారావుపేటలో ఆదివారం ఉదయం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ఫైర్ కాలనీలో నివాసం ఉండే చీకటి కొండయ్య, వరలక్ష్మీల కుమారుడు స్వామి(20)కారు నడుపుకుంటూ జీవిస్తున్నాడు. అయితే స్వామి తనకు బుల్లెట్‌ను కొనివ్వాలని గతకొద్దిరోజులుగా తల్లిదండ్రులను అడుగుతున్నాడు. డబ్బులు వచ్చిన తరువాత కొనిస్తామంటూ తల్లిదండ్రులు చెప్పారు. ఇదే సమయంలో ఆదివారం ఉదయం ఆరున్నర ప్రాంతంలో స్వామి తనకు బండిని కొనివ్వాలని పట్టుబట్టగా రెండు రోజుల్లో కొందామని చెప్పి తండ్రి కొండయ్య పని నిమిత్తం బయటకు వెళ్లాడు. తల్లి వరలక్ష్మీ కూడా బయటకు వెళ్లగా ఇంట్లో ఉన్న స్వామి తలుపులు వేసుకుని ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి ఇంటికి వచ్చి చూడగా కుమారుడు వేలాడుతుండటంతో వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. స్వామి అవివాహితుడు. పోలీసులు స్వామి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఒక్కగానొక్క కుమారుడు ఆత్మహత్య చేసుకోవటంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరు అయ్యారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి

మణుగూరుటౌన్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని తోగ్గూడెం గ్రామంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధురాలు దుర్మరణం చెందింది. గ్రామానికి చెందిన బూక్యా కమలమ్మ(70) రాత్రి పది గంటలకు రోడ్డు దాటుతుండగా మణుగూరు నుంచి అశ్వాపురం వైపుకు వెలుతున్న గుర్తు తెలియని ద్విచక్రవాహనం ఢీ కొంది. కమలమ్మ తీవ్రంగా గాయపడటంతో సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్సలు పొందుతూ కమలమ్మ మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కమలమ్మ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో పని చేస్తూ 2016లో పదవీ విరమణ పొందింది. ఓ కుమార్తె ఉంది.

బ్రెయిన్ స్ట్రోక్‌తో కాంగ్రెస్ కార్యకర్త..

అశ్వాపురం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కోసూరి రాములు(50) శనివారం రాత్రి బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతిచెందాడు. రాములుకు బ్రెయిన్ స్ట్రోక్ రావటంతో కుటుంబ సభ్యులు అతనిని చికిత్స నిమిత్తం భద్రాచలంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించటంతో ఖమ్మంలోని ప్రయివేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఆదివారం మొండికుంటలో అంత్యక్రియలు నిర్వహించగా రాములు మృతదేహన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య వేర్వేరుగా సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అక్రమంగా తరలిస్తున్న జామాయిల్ పట్టివేత

జూలూరుపాడు, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): అటవీశాఖకు చెందిన ప్లాంటేషన్‌లో జామాయిలను నరికి అక్రమంగా తరలిస్తుండగా అటవీశాఖ సిబ్బంది పట్టుకున్న సంఘటన శనివారం అర్థరాత్రి చోటుచేసుకుంది. ఎఫ్ఆర్‌వో ప్రసాదరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జూలూరుపాడు అటవీరేంజ్ పరిధిలోని రాజులపాలెం బీట్‌లో అటవీశాఖకు చెందిన ప్లాంటేషన్‌లో జూలూరుపాడు మండలంలోని సూరారం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి అక్రమంగ జామాయిల్ కర్రలను నరికి ట్రాక్టర్‌పై తరలిస్తున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి ఏన్కూరు మండలంలోని గంగులనాచారం సమీపంలో ట్రాక్టర్‌ను పట్టుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. ట్రాక్టర్‌ను వదిలి డ్రైవర్ పారిపోతుండగ అదుపులోకి తీసుకున్నామన్నారు. పట్టుబడిన జామాయిల్ విలువ సుమారు రూ. 15వేలు ఉంటుందని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కోడి పందేలు నిర్వహిస్తున్న వారిపై కేసు

దమ్మపేట, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): కోడిపందేలు నిర్వహిస్తున్న వారిపై దమ్మపేట పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మందలపల్లి గ్రామశివారులో కోడిపందేలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు ఎస్ఐ సాయికిషోర్‌రెడ్డి సిబ్బందితో కలిసి దాడిచేసారు. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.2700లు నగదు, మూడు ద్విచక్రవాహనాలు ఒక కోడిపంజును స్వాధీనం చేసుకోగా మరో ముగ్గురు వ్యక్తులు పారిపోయినట్లు తెలిపారు. ఎస్ఐ సాయికిషోర్‌రెడ్డి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్రగాయాలు

పెనుబల్లి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): కారును ఓవర్‌టేక్ చేసే సమయంలో కారు వెనుకభాగాన్ని ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోడ్రైవర్‌కు తీవ్రగాయాలైన సంఘటన ఆదివారం పెనుబల్లి మండాలపాడు క్రాస్‌రోడ్డు సమీపంలో జరిగింది. సత్తుపల్లి వైపు నుంచి పెనుబల్లి వైపు వస్తున్న కారును వెనకనుంచి ఆటో ఓవర్‌టేక్ చేసే సందర్భంలో ఆటో కారును ఢీకొట్టింది. లింగగూడెం గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ ఇడుపులపాటి శంకర్ రోడ్డుపై పడిపోవడంతో ఖమ్మం వైపు నుంచి వస్తున్న అతన్ని గమనించి చాకచక్యంగా తప్పించినప్పటికీ అతని చేతిపైనుంచి లారీ వెళ్లింది. తీవ్రంగా గాయపడిన శంకర్‌ను పెనుబల్లి ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. వీఎంబంజర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీకొని వివాహిత మృతి

ఖమ్మం క్రైం, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): కారు ఢీకొని వివాహిత మృతిచెందిన సంఘటన ఆదివారం ఖమ్మం నగరంలో జరిగింది. ఖానాపురంహవేలి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన బోసింక వినయ్, భవాని భార్యాభర్తలు ఓ నూతన ద్విచక్రవాహనం కొని దానికి పూజలు చేసేందుకు ఖమ్మం నుంచి పెనుగంచిప్రోలుకు ఆదివారం బయలుదేరారు. ద్వంసలాపురం సమీపంలోకి వెళ్లగానే ఓ కారు అతివేగంగా వచ్చి ద్విచక్రవాహనంను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వినయ్, భవానిలకు తీవ్రగాయాలు కావటంతో స్థానికులు నగరంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు వారిని పరీక్షించి భవాని (21) మృతి చెందినట్లుగా తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు ఫిర్యాదుమేరకు ఆదివారం రాత్రి కేసునమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు.

క్రికెటర్ త్రిషకు అభినందన



త్రిషను అభినందిస్తున్న దృశ్యం

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటరు, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి) : భారత అండర్-19 క్రికెట్ జట్టులో ప్రతిభకనబర్చి వరల్డ్‌కప్ గెలిచేందుకు కృషిచేసిన గొంగటి త్రిషను ఆదివారం గాంధీపథం ఆధ్వర్యంలో అభినందించారు. సికింద్రాబాద్ నివాసంలో గాంధీపథం జిల్లా కన్వీనర్ చింతలచెర్వు గెర్షోం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్రిష మున్ముందు క్రికెట్‌లో ఉత్తమ ప్రతిభను కనబర్చాలని సీనియర్ మహిళా జట్టుకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో జ్ఞాన వినోదిని, ఎర్నెస్ట్, అనుషా తదితరులు ఉన్నారు.

క్రీడలతోనే దేశానికి ప్రాతినిధ్యం

బహుమతుల ప్రదానోత్సవంలో పీవో రాహుల్

ముగిసిన రాష్ట్ర స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటరు, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి) : క్రీడలతోనే దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం కలుగుతుందని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. ఆదివారం కొత్తగూడెంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న మాజీ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు, శిక్షకుడు దివంగత సుధాకర్ రెడ్డి మెమోరియల్ రాష్ట్రస్థాయి పదవ షటిల్ బ్యాడ్మింటన్ కీడాపోటీల ముగింపు వేడుకలో పాల్గొని విజేతలకు బహుమతులను అందచేసి అనంతరం మాట్లాడారు. క్రీడల్లో రాణించాలంటే క్రీడాకారుడికి ఆసక్తితోపాటు శిక్షకుడి శిక్షణ, తల్లిదండ్రుల ప్రోత్సాహం తప్పక ఉండాలన్నారు. అన్ని కలిసి వస్తేనే దేశానికి ఆడే అర్హత క్రీడల నుంచి పొందగలుగుతారని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల క్రీడా శిక్షణలో మిళితమై ఉండాలని సూచించారు. మా నాన్న ఫిజికల్ డైరెక్టర్‌గా పదవీ విరమణ పొందారని, క్రీడానేపథ్యం కుటుంబం నుంచి వచ్చానని పేర్కొన్నారు. పదేళ్ల నుంచి దేశంలో క్రీడావాతావరణం అధికంగా పెరిగిందన్నారు. ఈ టోర్నమెంట్‌లో వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులకు ధన్యవాదాలు తెలుపుతూ గెలుపు ఓటములకు అతీతంగా ఈ టోర్నమెంట్ లో నిలిచిందని కొనియాడారు. రాష్ట్రస్థాయి పోటీలను విజయవంతం చేసినందుకు షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ సావిత్రి, కోశాధికారి రమేష్, సభ్యులను అభినందించారు. ఈ పోటీల్లో 450 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వివిధ క్యాటగిరిల్లో మహిళలు, పురుషులు, మిక్స్‌డ్ డబుల్స్, డబుల్స్, వ్యక్తిగత విభాగాల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఓలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ యుగంధర్ రెడ్డి, కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, అసోసియేషన్ సభ్యులు రాజ్‌కుమార్, శ్రీనివాస్, హసన్, హరి ప్రసన్నకుమార్, వెంకటేశ్వర్లు, గిరి, యాకూబ్ పాషా, సుధాకర్, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న పీవో రాహుల్

పులిగుండాలలో వన నర్సరీ



వనజీవి రామయ్యతో అధికారులు

పెనుబల్లి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): పులిగుండాల ప్రాజెక్టు వద్ద వన నర్సరీ కార్యక్రమాన్ని పీఎం షేర్ స్కూల్‌గా ఎంపికైన ఏన్కూరు గురుకుల పాఠశాల విద్యార్థులు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలో ట్రెక్కింగ్, నేచర్ ట్రయిల్‌ను నిర్వహించారు. పద్మశ్రీ వనజీవి రామయ్య విద్యార్థులకు చెట్లు, సకల జంతువులు, జీవారసుల గురించి వివరించారు. అన్నం శ్రీనివాస్ విలువలు, సేవా, చదువు పట్ల మక్కువ పెంచుకోవడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలీస్ ఇలాకాలో దొంగల ట్రయల్స్

వారం రోజులుగా పాల్వంచ కాంట్రాక్టర్స్ కాలనీలో హల్‌చల్

అపరిచిత వ్యక్తుల సమాచారం ఇచ్చి సహకరించాలని పోలీసుల సూచన

పాల్వంచ, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): పోలీసుల ఇలాకాలోనే దొంగలు ట్రయల్స్ నిర్వహించారు. వారం రోజులుగా పాల్వంచ పట్టణ పరిధిలోని కాంట్రాక్టర్స్ కాలనీలో దొంగలు చోరీలకు ప్రయత్నిస్తుండటంతో కాలనీ వాసులు హడలిపోతున్నారు. గత కొన్ని రోజులు క్రితం పాల్వంచ నవభారత్ కాలనీలో దొంగలు ఒకే సమయంలో పది క్వార్టర్లలోకి చొరబడి సుమారు 60 తులాల బంగారం, రూ. 10 లక్షల నగదు అపహరించుకుపోయారు. ఈ ఘటనతో యావత్ పోలీసు శాఖతో పాటు పాల్వంచ పరిసర ప్రాంత వాసులు షాక్‌కు గురయ్యారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు పాల్వంచ వ్యాప్తంగా గస్తీని ముమ్మరం చేసారు. దొంగల ఆచూకీ కోసం స్పెషల్ టీం ను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. దీంతో గత 10 సంవత్సరాల్లో ఇదే అతి పెద్ద దొంగతనమని, మరలా ఇలాంటి దొంగతనం సమీపంలో జరగదని అందరూ భావించారు. కానీ ప్రజలు, పోలీసులు అంచనాలను తల్లక్రిందులు చేస్తూ మరలా దొంగలు యదేచ్ఛగా వారి కార్యకలాపాలను కొనసాగించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది. మార్కెట్‌లో ఓ వ్యక్తి నుంచి మూడు తులాల బంగారాన్ని పట్టపగలు అపహరించుకుపోయారు. జన సంచారం ఎక్కువగా ఉన్న పాల్వంచ బస్టాండ్‌లో మహిళ పర్సును కాజేసారు. మార్కెట్ ఏరియాలో ముగ్గురి సెల్‌ఫోన్లను తస్కరించారు. అదే విధంగా వారం రోజులుగా సంపన్నులు ఎక్కువగా ఉంటారని అందరూ భావించే కాంట్రాక్టర్స్ కాలనీలోకి కారులో ప్రవేశించిన దొంగలు కొంతమంది ఇళ్లలోకి ప్రవేశించి చోరీలకు ప్రయత్నాలు చేయడం అందరినీ భయభ్రాంతులకు గురి చేసింది. దానికి కారణం పాల్వంచకు చెందిన ముగ్గురు ఎస్ఐలు, ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్, ఎనిమిది మంది కానిస్టేబుల్స్ ఇక్కడే నివసిస్తుండటం విశేషం. గురువారం ఒకరి ఇంట్లోకి దొంగతనం చేయడానికి వినియోగించే కిట్‌ను వెంటతీసుకుని ఇంటి లోపల వేసిన తాళం ఎంతకూ రాకపోవడంతో వెనుదిరిగారు. అదే విధంగా మరో మరో రోజు తాళం వేసి ఉన్న ఇంటిలోకి ప్రవేశించి తాళం పగులగొట్టారు. కానీ వీధిలోని కుక్క అదే పనిగా మొరగడంతో అక్కడ నుంచి నిష్క్రమించాడు. చోరీ ప్రయత్నాలు, వారు సంచరించిన తీరు, దొంగతనానికి వినియోగించే కిట్ (సామాగ్రి మూట), మాస్క్ పెట్టుకుని దొంగ గోడ దూకడం తదితర విషయాలు కాలనీలోకి సీసీ కెమేరాల్లో రికార్డ్ అయ్యాయి. అవి కాస్తా సోషల్ మీడియాలో హల్‌చల్ చేయడంతో పాల్వంచ సీఐ సతీష్‌కుమార్ ఆదివారం కాలనీవాసులతో సమావేశమయ్యారు. అధైర్యపడవద్దని, అపరిచిత వ్యక్తులు తారసపడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని సూచించారు.పోలీసు గస్తీని ముమ్మరం చేస్తామని వారికి ధైర్యం చెప్పారు.



కాలనీవాసులతో మాట్లాడుతున్న సీఐ

మణుగూరు టూ ప్రయాగ రాజ్

కాలుష్య నివారణ కోసం సైకిల్ యాత్ర.. ప్రారంభించిన విశ్రాంత కార్మికుడు



యాత్రను ప్రారంభించిన కృష్ణ

మణుగూరు, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): మణుగూరులోని ఆర్టీసీ రిటైర్డు కార్మికుడు జీ కృష్ణ మరోసారి సైకిల్ యాత్రను ఆదివారం ఆరంభించాడు. పర్యావరణ రక్షణ, కాలుష్య నివారణ ధ్యేయంగా ప్రజలను చైతన్యపరుస్తూ సైకిల్‌పై యాత్రను ఆరంభించాడు. మణుగూరు నుంచి ప్రయాగరాజ్ వరకు ఈ యాత్ర కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గతంలో కూడా కృష్ణ భద్రాచలం నుంచి శబరిమలై వరకు ఐదుసార్లు 6750 కిలోమీటర్ల యాత్రను సాగించాడు. కాశీ నుంచి కన్యాకుమారి వరకు, భద్రాచలం నుంచి శిరిడి, ద్వారక, సోమనాథ్, ఝాన్సీ, అయోధ్య, అస్సాం, మేఘాలయ మిజోరాం వరకు 50 రోజుల్లో 5500 కిలోమీటర్ల యాత్రను చేశాడు. భద్రాచలం శ్రీశైలం యాత్రను 14 రోజుల్లో పూర్తి చేశాడు. కన్యాకుమారి గోవా, బొంబాయి, అమృత్ సర్, జమ్మూ కాశ్మీర్ లోని వైష్ణో దేవి ఆలయం వరకు 24 వేల 100 కిలోమీటర్లను పూర్తి చేశాడు. ప్రస్తుతం ప్రకృ తి వనరులను కాపాడుదాం,, అడవులు కొండల ను సంరక్షిద్దాం, ఇంటింటా చెట్టు ఊరంతా వనం అనే నినాదాన్ని తీసుకుని మణుగూరు నుంచి ప్రయాగరాజ్ వరకు సైకిల్ యాత్రను ఆరంభించాడు. ఈ యాత్ర చేస్తున్న కృష్ణను ఆర్టీసీ కండక్టర్లు ఉపేందర్, కృష్ణ, నాయకులు వ లసాల వెంకటరామారావు, గాండ్ల సురేష్, వెంకటేశ్వర్లు, డాక్టర్ దుస్సా సమయ్య తదితరులు అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు.

కార్మికులకు టీఎన్‌టీయూసీ అండ

విజయోత్సవ ఆత్మీయ సమ్మేళనంలో టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు హరిప్రసాద్

బూర్గంపాడు, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): కార్మికులకు ఏ కష్టం వచ్చినా టీఎన్‌టీయూసీ అండగా ఉంటుందని ఐటీసీ టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు హరిప్రసాద్ అన్నారు. ఐటీసీ పీఎస్‌పీడీ కర్మాగారంలో గత నెల 31న జరిగిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలుపొందిన టీఎన్‌టీయూసీ మిత్ర పక్షాల నాయకులు ఆదివారం బూర్గంపాడు శివారు ఏపీలోని పాములేరులో విజయోత్సవ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు కనకమేడల హరిప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, టీటీడీ బోర్డు సభ్యుడు నన్నూరి నర్సిరెడ్డి, తానా మాజీ అధ్యక్షులు తాళ్లూరి జయశేఖర్ పాల్గొని టీఎన్‌టీయూసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పోటు రంగారావు, హరిప్రసాద్‌లను సత్కారించి ఘన సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. నర్సిరెడ్డి మాట్లాడుతూ టీఎన్‌టీయూసీ గెలుపుతో టీడీపీకి మంచి ఉత్సాహం వచ్చిందని పెర్కొన్నారు.విజయం కోసం కృషి చేసిన ప్రతి కార్మికుడికి, టీడీపీ నాయకులకు హరిప్రసాద్ కృతజ్ఞాతలు తెలిపారు. కార్యక్రమంలో తాళ్లూరి జగదీశ్వరరావు, చావా మహేశ్వరరావు, ఆజీజ్, గల్లా నాగభూషయ్య, కొడాలి శ్రీనివాస్, తాళ్లూరి చిట్టిబాబు, వల్లూరిపల్లి వంశీకృష్ణ, పోటు వెంకటేశ్వర్లు, కొడాలి చంటి, రాజారాం, చావా లక్ష్మీనారయణ, గాదె రామకోటిరెడ్డి, అబ్బినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



టీఎన్‌టీయూసీ నాయకులను సన్మానిస్తున్న దృశ్యం

పిల్లల విద్యాభివృద్ధికి ట్రస్ట్ చేయూత

మణుగూరుటౌన్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): కాకతీయ విద్యా ట్రస్ట్ ద్వారా కమ్మ సామాజిక వర్గంలోని పేద విద్యార్థులకు ఉమ్మడి రాష్ట్రంలో ఉచిత విద్య హాస్టల్ వసతిని కల్పిస్తున్నామని ఆ ఫౌండేషన్ నాయకులు గూడూరు సత్యనారాయణ ఆదివారం తెలిపారు. కమ్యూనిటి చికెన్ ద్వారా సేవలు అందిస్తున్నామని, తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. మండలంలో కమ్మ సామాజిక వర్గంలోని పేద విద్యార్థులను గుర్తించి వారికి అవగాహన కల్పించాలని, ఈ అవకాశాన్ని వినియోగించుకునేందుకు తామె తోడ్పాటును అందిస్తామన్నారు. 6,7,8 తరగతుల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కమ్మ సామాజిక సంఘం అధ్యక్షుడు దండ రాధాకృష్ణ, చెన్న కేశవులు, వెంకటరాంబాబు, పుచ్చకాయాల శంకర్, తోటకూరి సతీష్, ఈరెల్లి అచ్చయ్య, ఉడతానేని రవి, పుసులూరి శ్రీను, దారపునేని హరికృష్ణ, శ్రీను, మల్లంపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పురాతన ఆలయాల అభివృద్ధి కృషి: జారే



కాలినడకన వెళుతున్న ఎమ్మెల్యే జారే

దమ్మపేట, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): పురాతన ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. గురవాయిగూడెం గ్రామ సమీపంలో గుట్టపైన ఉన్న కాకతీయల కాలంనాటి శిథిలావస్థలో ఉన్న శంకరగిరి దుర్గేశ్వర ఆలయం శివాలయం, కనకదుర్గమ్మ అమ్మవారిని ఆదివారం రెండు కిలోమీటర్ల మేర గుట్టలపై కాలినడకన వెళ్లి ఎమ్మెల్యే దర్శించుకున్నారు. ఆలయాల చరిత్రను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆలయానికి పూర్వవైభవం తెచ్చేలా కృషి చేస్తానన్నారు. ఏకో టూరిజం ద్వారా అభివృద్ధికి కృషి చేస్తానని, గ్రామస్థులు కూడా సహకారం అందించాలని, ఇలాంటి చరిత్ర కలిగిన ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామస్థులపై ఉందన్నారు. ఆయన వెంట రావుల సహదేవుడు, దర్మయ్య పాశం ప్రసాదు, విశ్వనాదం, ఎర్రగొర్ల రాధాకృష్ణ, ముళ్లపూడి వెంకటేశ్వరరావు తదితరులన్నారు.

చిరుత సంచారంపై ప్రచారం

పెనుబల్లి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): పెనుబల్లి సమీపంలో రా తోని చెరువు వద్ద చిరుత పులి కా లిముద్రలు ఉన్నాయని సామాజి క మాధ్యమాల్లో ప్రచారం జరగడంతో ఆదివారం అటవీశాఖ అధికారులు కాలిముద్రలను పరిశీలిం చారు. అవి చిరుత పులి కాలిముద్రలు కావని నిర్ధారించారు.



ఆంధ్రజ్యోతి KHAMMAM CITY
సోమవారం 10 ఫిబ్రవరి 2025
● ఖమ్మం ● రఘునాథపాలెం
● ఖమ్మం రూరల్
● తిరుమలాయపాలెం
● కూసుమంచి
● నేలకొండపల్లి ● కామేపల్లి
ఖమ్మం సిటీ
ZONE 8

పలువురిని కలిసిన కమ్మ సంఘం సభ్యులు

ఖమ్మంఖానాపురంహవేలి, ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): కమ్మ మహజన సంఘం ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను విస్తృతపరచాలని, మంచి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా సంఘానికి మరింత పైరు తేవాలని ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు అన్నారు. ఇటీవల ఎన్నికైన నూతన కమిటీ ఆదివారం వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. గరికపాటి వెంకటేశ్వరరావు, నెల్లూరి భద్రయ్య, మిక్కిలినేని నరేందర్, మందడపు సుధాకర్, కార్పోరేటర్ మిక్కిలినేని మంజుల తదితరులను కలిశారు. సంఘం అధ్యక్షుడు కొల్లు రఘు సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి చావా రాము, కోశాధికారి తుళ్లూరి నిర్మల, సభ్యులు పాల్గొన్నారు.

రైతుబజార్ కూరగాయల ధరలు

(కిలో ఒక్కంటికి రూపాయల్లో)

టమాటా	16 రూ.
వంకాయ	28
గుత్తి వంకాయ	30
బీరకాయ	48
పచ్చిమిర్చి	28
బెండకాయ	44
బెండకాయ	48
పొట్లకాయ	38
దోసకాయ	38-38
చిక్కుడు	38
నాటుచిక్కుడు	70
గోరుచిక్కుడు	54
క్యాబేజీ	20
దొండ	28-36
సొరకాయ	18
క్యారెట్	38
క్యాప్సికం	48
ఆలుగడ్డ	30
ఉల్లిగడ్డ	35-40
కోడిగుడ్ల ట్రే (30 గుడ్లు)	150
కొత్తిమీర కట్ట	10

- ఆంధ్రజ్యోతి, ఖమ్మం మార్కెట్

సినిమా CINEMA

నగరంలో చిత్రాలు..

వినోద:	తండేల్
శ్రీనివాస:	డాకూ మహరాజ్
సాయిరాం:	పట్టుదల
కేపీఎస్:	ఒక పథకం ప్రకారం
తిరుమల:	సంక్రాంతికి వస్తున్నాం
సినీగెలాక్సీ:	డియర్ కృష్ణా

ఆరెంపులలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు

- 'ఆంధ్రజ్యోతి' ఫోన్ ఇన్ కార్యక్రమానికి స్పందన
- కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు


ఆరెంపుల గ్రామంలో నూతన విద్యుత్ స్తంభాలు వేస్తున్న అధికారులు

ఖమ్మంరూరల్, ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని సమస్యకు 'ఆంధ్రజ్యోతి' ఫోన్ ఇన్ ఎస్‌సీ కార్యక్రమంతో పరిష్కారం లభించింది. డిసెంబర్ 21న విద్యుత్‌శాఖ ఎస్‌సీతో 'ఆంధ్రజ్యోతి ఫోన్ ఇన్' కార్యక్రమం నిర్వహించటం తెలిసిందే.. ఈ కార్యక్రమంలో జిల్లాలో వివిధ గ్రామాల నుంచి విద్యుత్ సమస్యలపై ఫోన్‌లో నేరుగా విద్యుత్ ఎస్‌సీతో మాట్లాడించారు. ఖమ్మంరూరల్ మండలం, ఆరెంపుల గ్రామంకు చెందిన మాజీసర్పంచ్ బండి జగదీష్ గ్రామంలో ఏళ్లనాటి సర్వీస్‌లైన్లు, పోల్స్ దూరంగా ఉండటంతో ప్రజలు ఇళ్లలో మీటర్లు పెట్టుకునే అవకాశంలేకుండాపోతుందని వివరించారు.పోల్స్ దూరంగా ఉన్నందున అధికారులు మీటర్లకు కనెక్షన్లు ఇవ్వడంలేదన్నారు. గ్రామంలో ఇళ్లపై నుంచి వ్యవసాయానికి సంబందించిన వైర్లు, 13కేవీలైన్లు వెళుతుండటంతో ప్రమాదకరంగా ఉన్నాయని జగదీష్ తెలపారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కిందిస్థాయి అధికారులను ఎస్‌సీ ఆదేశించారు. స్పందించిన విద్యుత్‌శాఖ అధికారులు ఆదివారం ఆరెంపులలో సుమారు 12నూతన స్తంభాలను ఏర్పాటు చేశారు. కొత్తలైన్లు లాగారు. ఇళ్లపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లను కూడా మార్చుతామని అధికారులు గ్రామస్తులకు, ఆంధ్రజ్యోతికి తెలిపారు. ఎన్నిప్రభుత్వాలు మారినా ఎంతమందికి చెప్పినప్పటికి పరిష్కారానికి నోచుకోని సమస్య ఆంధ్రజ్యోతి ఫోన్ ఇన్ కార్యక్రమంతో పరిష్కారం లభించింది. దీంతో గ్రామస్తులు ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఈ వినీలా, లైన్‌ఇన్‌స్పెక్టర్ రామారావు, లైన్‌మెన్ శ్రీనివాస్‌రావు, గ్రామపెద్దలు బండి జగదీష్, జల్లా సుధాకర్, మహేష్ రెడ్డి, కాకాని యశ్వంత్ చౌదరి, విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

ఏఎంసీ చైర్మన్ సీతారాములు


వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న వెన్నపూసల

నేలకొండపల్లి,ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఏఎంసీ చైర్మన్ సీతారాములు కోరారు. లయన్స్ కంటిఆసుపత్రి, వైరా వారి ఆధ్వర్యంలో ఆదివారం రాయగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సీతారాములు ప్రారంభించారు. శిబిరంలో దాదాపు 150 మందికి కంటి పరీక్షలను నిర్వహించారు. అందులో 30మందికి కంటిఆపరేషన్ల అవసరమని గుర్తించారు. ఆపరేషన్లు అవసరమైన వారికి వైరాలోని లయన్స్ కంటి ఆసుపత్రిలో నిర్వహించనున్నట్లు వైద్యులు తెలిపారు. డాక్టర్ రవిచంద్ర, శ్యాంబాబు వైద్యసేవలందించగా, సిబ్బంది నాగేశ్వరరావు, గోపిలు సహకరించారు. వైద్య శిబిరానికి అవసరమైన మందులను నేలకొండపల్లికి చెందిన మల్లికార్జున మెడికల్స్ యజమాని ఓరుగంటి నారాయణరావు అందించారు.

పుల్లంరాజుకు డాక్టరేట్



ఖమ్మంఖానాపురంహవేలి, ఫిబ్రవరి8 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరవాసి టివి పుల్లంరాజుకు ఆదివారం చెన్నైఎగమోర్‌లో రాజా అన్నామలై మందిరంలో అమెరికాలోని సౌత్ వెస్ట్రన్ యూనివర్శిటీ నిర్వహించిన స్నాతకోత్సవంలో సోషల్ విభాగంలో డాక్టరేట్ ప్రదానం చేశారు. తమిళనాడు మాజీ ఆరోగ్య శాఖ మంత్రి హెచ్ వి హండే, గ్లోబల్ లచీవర్స్ చైర్మన్ డాక్టర్ ఆర్ సెల్వం, జిల్లా మెజిస్ట్రేట్ హరిదాసు ఆయనకు అందించారు.

శివరాత్రి పండుగపై ప్రచారం

ఖమ్మం ఖానాపురంహవేలి ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): నగరంలోని మంచికంటి నగర్‌లో ఆదివారం మాఘమాసంలో మాఘపూర్ణిమ, రథసప్తమి, మహాశివరాత్రి పండుగల ప్రత్యేకతలపై త్రైత సిద్ధాంత భగవద్గీత కమిటీ సభ్యులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు విజయ, శ్రీను, మమత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హార్వెస్ట్ ప్రైమరీ పాఠశాల వార్షికోత్సవం


జ్యోతిప్రజ్వలన చేస్తున్న యాజమాన్యం

ఖమ్మంఖానాపురం హవేలీ,ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): నగరంలోని హార్వెస్ట్ ప్రైమరీ 23వ వార్షికోత్సవం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు జంగాల సునీల్‌కుమార్, విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ వై నాగమణి, కరస్పాండెంట్ రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్ పార్వతీరెడ్డి ప్రైమరీ ప్రిన్సిపాల్ మానస జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ నేటి సమాజంలో పోటీతత్వం బాగా పెరిగిందన్నారు. తల్లితండ్రులు పిల్లలు సెల్‌ఫోనుకు దూరంగా ఉంచేందుకు కృషిచేయాలన్నారు. నేటికి 23వసంతాలు పూర్తిచేసుకోవడం వెనుక నిబద్ధతతో కూడిన ప్రణాళిక మౌళిక వసతుల కల్పన ఉపాధ్యా బృందం, తల్లితండ్రుల సహకారం మరువలేనిది అన్నారు.

ఆర్థిక సాయం అందజేత

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జవహర్ నగర్‌కు చెందిన ఉప్పు వెంకటనర్సమ్మ (55) మృతిచెందగా, ఆమె కుటుంబాన్ని వడ్డెర సంఘ బాధ్యులు ఆదివారం పరామర్శించారు. ఆమె నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి మృతురాలి భర్త గురవయ్యను ఓదార్చా రు. రూ.8వేల ఆర్థిక సహాయాన్ని అందజేశా రు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అద్దంకి అనిల్, వడ్డెర సంఘ బాధ్యులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణ పనుల అడ్డగింత

చింతకాని, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని సీతంపేట- తిమ్మినేనిపాలెం రహదారి నిర్మాణ పనులను ఆదివారం రైతులు అడ్డుకున్నారు. రహదారి నిర్మాణ పనులు నిర్వహిస్తున్న ప్రొక్లెన్‌కు కరెంటు తీగలు తగలడంతో వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతులకు గురయ్యాయని, వాటికి మరమ్మతులు చేయకుండా విద్యుత్ అధికారులు, సదరు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.రోలర్‌కు అడ్డుగా కూర్చుని నిరసన తెలిపారు. విద్యుత్ లేక తమ పంట పొలాలు ఎండిపోతున్నాయని వెంటనే అధికారులు స్పందించి మరమ్మతులు నిర్వహించాలని కోరారు.

అక్రమంగా ఇసుక తవ్వకాలు


కట్టలేరులోని ఇసుక తవ్వకాలతో గోతుల్లో చేరిన నీరు

వైరా, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విప్పలమడక-పుణ్యపురం గ్రామాల మధ్యనున్న కట్టలేరు(గంగదేవిపాడు వా గు)లో ఇసుక అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అయినప్పటికీ అధికార యంత్రాంగం చోద్యం చూస్తుందనే విమర్శలున్నాయి. గత కొద్దిరోజుల నుంచి ఇసుక అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా నడుస్తున్నాయి. వ్యవసాయ బావులను తలపించే విధంగా భారీ గోతులు పెట్టి ఇసుకను తోడేస్తున్నారు. పది అడుగుల లోతులోనుంచి ఎక్స్‌కవేటర్ల ద్వారా ఇసుక అక్రమ తవ్వకాలు చే స్తున్నారు. ఇసుక అక్రమ రవాణాతో కొంతమంది భారీగా దండుకుంటున్నారు. చిన్నపాటి తటాలకు తలపించే విధంగా ఇసుక అక్రమంగా తోడేస్తుండటంతో కట్టలేరు పక్కనే భూములున్న రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ భూము ల అంచుల్లోనే కట్టలేరులో ఇసుక అక్రమ తవ్వకాలు చేస్తున్నందున వరదల సమయంలో తమ భూములు కోతకు గురయ్యే ప్రమాదముందని వాపోతున్నారు. ఇదిలా ఉంటే గతంలో కట్టలేరు ఇసుక దిబ్బలతో ఉండేది. అక్రమార్కుల వలన ప్రస్తుతం ఇసుక చూ సేందుకు కూడా ఆనవాలు లేదు. ధర్మగడ్డి, జమ్ము మొలిచి వాటి మధ్య వరదల సమయంలో మేట వేసిన మట్టి, ఇసుక దిబ్బలను ఇప్పుడు అక్రమంగా తోడేస్తున్నారు. లోతుగా ఇసుక తవ్వకాలు జరుపుతుండటంతో గోతుల్లోకి నీరు చేరి బావులు, తటాలకు తలపిస్తున్నాయి. రైతులు, పశువులు, గొర్రెల కాపర్లు ఏట్లోకి వెళ్లిన సమయంలో ఈ గోతుల పరిస్థితి తెలియక ప్రమాదాల బారీన పడే అవకాశాలు కూడా మెండుగా ఉన్నాయి.

చర్యలు తీసుకోవాలి

● పారుపల్లి కృష్ణారావు, రైతు

విప్పలమడక గ్రామానికి చెందిన మేడా రాంబాబు అనే వ్యక్తి తనకున్న ఎక్స్‌కవేటర్, ట్రాక్టర్లతో భారీ గోతులు పెట్టి ఇసుకను తోడేస్తూ పుణ్యపురంలోని ఒక కాంట్రాక్టర్‌కు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని విశ్రాంత పోలీస్ ఏఎస్ఐ అయిన అక్కడ భూములున్న రైతు పారుపల్లి కృష్ణారావు ఆదివారం వైరా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమ పొలం పక్కనే కట్టలేరు ప్రవహిస్తుందని గత సంవత్సరంలో వరదల కారణంగా ఆపెరులో మట్టి ఇసుక మేట వేసిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమ తవ్వకాలపై తమ భూమిని కౌలు చేస్తున్న రైతు సమాచారం ఇచ్చాడని తాను వెళ్లి పరిశీలించానని తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి, ఇసుక తవ్వకాలు జరిపిన వారిపై విచారించి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

తాగునీటి సౌకర్యం ఏర్పాటు

మధిరరూరల్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): తొండలగోపారంలో స్థానికంగా తాగునీటికి ఉపయోగించే బోరు నీరు లేక అడుగంటిపోయింది. అంతేకాక రైల్వేట్రాక్ నిర్మాణం వల్ల గ్రామానికి వచ్చే మిషన్ భగీరథ నీళ్లు కూడా రావడం లేదు. స్పందించిన మధిర ఏఎంసీ డైరెక్టర్, కాంగ్రెస్ నాయకుడు అద్దంకి రవికుమార్‌తోపాటు మరికొంత మంది స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సొంత ఖర్చులతో తొర్లపాడు ట్యాంకుకు వెళ్లే బోరు నుంచి తొండలగోపారానికి పైపులైన్ నిర్మించారు. పైపులైన్ పనులను అద్దంకి రవికుమార్, చేబ్రోలు కృష్ణ, వెంకటరెడ్డి పర్యవేక్షించారు.

కొణిజర్లలో మంత్రి తుమ్మల పర్యటన

కొణిజర్ల, ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రమైన కొణిజర్లలో దొండపాటి కిషన్‌రావు కుమారుడు దొండపాటి వేణుమాదవ్, సౌమ్య దంపతుల రిసెప్షన్ వేడుకలకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై వధువరులను ఆశీర్వదించారు. అనంతరం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, ఎమ్మెల్సీ తాతా మధు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సూరంపల్లి రామారావు, బొర్రా రాజశేఖర్, రాంపుడి రోశయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఐ జాతీయసమితి సభ్యుడు భాగం హేమంతరావు తదితరులు పాల్గొన్నారు.

జవాన్‌ల త్యాగాలు మరువలేనివి

ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్

కొణిజర్ల, ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): దేశ రక్షణ కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి శత్రువులపై చేసిన యుద్ధంలో ప్రాణాలు పోగొట్టు కుంటున్న ఆర్మీజవాన్ ల త్యాగాలు మరువలేనివని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ కొనియాడారు. మండల పరిధిలోని అన్నవరం గ్రామంలో గత ఏడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆర్మీజవాన్ చల్లా శ్రీనివాస్ విగ్రహాన్ని కుటుంబ సభ్యులు వ్యవసాయ భూమిలో ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.దేశప్రజల కోసం కష్టపడే జవాన్ మరణం బాధాకరమన్నారు. ప్రజల మనస్సుల్లో వారు ఎల్లప్పుడు చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు.ఈకార్యక్రమంలో సూరంపల్లి రామారావు, బొర్రా రాజశేఖర్, చింతనిప్పు నరసింహరావు, రాం పుడి రోశయ్య, చెరుకుమల్లి రవి, పొట్లపల్లి శేషగిరిరావు, కమటాల రేణుక పాల్గొన్నారు.

బీసీ కులగణన ఓ మోసం

- సర్వేఅంతా తప్పులు తడకే
- టీడీపీ జిల్లా నాయకుడు కేతినేని హరీష్


మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

ఖమ్మంమామిళ్లగూడెం, ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ మోసం చేసిన విధంగానే, సమగ్ర కుటుంబ బీసీ కుల గణన విషయంలోనూ మరోమారు మోసం చేసిందని టీడీపీ జిల్లా నాయకులు కేతినేని హరీష్, కొండబాల కోటేశ్వరరావు ఆరోపించారు. ఆదివారం టీడీపీ కార్యాలయంలో సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు శుష్క వాగ్దానాలు చేసి ప్రజలను నమ్మించి గొంతు కోసిందని ఆరోపించారు. ఇటీవలె సమగ్ర సర్వే నివేదికల పేరుతో అసెంబ్లీలో ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన సర్వే తప్పుల తడకగా ఉందన్నారు. గతంలో 51శాతంగా ఉన్న బీసీలు ఇప్పుడు 46 శాతానికి ఎలా పడిపోయారని ప్రశ్నించారు. కొత్తగా ముస్లిం బీసీలుగా రిపోర్టులో చేర్చడం బీసీల జనాభా పెరిగిందని చెప్పే ప్రయత్నమే తప్ప మరోటి కాదన్నారు. బీసీ జనాభాను తక్కువ చేసి చూపెట్టడం అంటే బీసీలకు హక్కుగా రావాల్సిన రాజకీయ ఆర్థిక సామాజిక అవకాశాలను అందకుండా చేయడమే అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా హిందూ బీసీలు, ముస్లిం బీసీలని తెరపైకి తీసుకొచ్చింది. భవిష్యత్తులో వారికి ఏ క్యాటగిరీలో రిజర్వేషన్లు ఇస్తుందో రేవంత్ ప్రభుత్వం వివరణ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఏపీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెనుకబడిన కులాలకు అన్ని రంగాలలో పెద్దపీట వేసారన్నారు. రిజర్వేషన్ ల విషయంలో గందరగోళం సృష్టించద్దని ప్రజలను మోసం చేయొద్దని తెలుగుదేశంపార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సమావేశంలో మల్లెంపాటి అప్పారావు, నాగార్జున శ్రీనివాస్, మందపల్లి కోటేశ్వరరావు, చుండూరు రాజరాజేశ్వరి, పాలడుగు కృష్ణ ప్రసాద్, కర్నాటి అశ్విని కుమార్, మల్లెంపాటి లహరిన్, నాగాండ్ల లక్ష్మణ్, బోడేపూడి రవి, వేంకటేశ్వర రావు, నూకరపు కోటి, మద్దినేని శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం

ఖమ్మంచర్చికాంపౌండ్, ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు వై.వెంకటేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 54 ఏళ్లకాలంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించిందన్నారు. భవిష్యత్తులో కూడా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులను సన్మానించారు. సంఘం మాజీ అధ్యక్షుడు మోతుకూరి మధు, కందుల వెంకటనరసయ్య, విజయ అమృతకుమార్, రత్నకుమార్ పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): తిరుమలాయపాలెం ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 2009-10లో పదోతరగతి చదివిన విద్యార్థుల పాల్గొన్నారు.ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈకార్యక్రమంలో సాయిచరణ్‌రెడ్డి, ఆలేటి సాయి, వల్లోజు రవి, మల్సూర్, బి.శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ విద్యార్థులకు సురక్షిత తాగునీరు


ప్యూరిఫయర్‌ను ప్రారంభిస్తున్న డీడీ కస్తాల

ఖమ్మంసంక్షేమవిభాగం,ఫిబ్రవరి9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని52 సాంఘీక సంక్షేమ వసతిగృహాలకు విద్యార్థులకు రక్షిత తాగునీరు అందించేందుకు ప్యూరిఫయర్ల నిర్మాణం చేశామని డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కాలేజీ హాస్టల్‌లో ప్యూరిఫయర్‌ను ఆయన ప్రారంభించారు. రానున్న వేసవి నేపథ్యంలో సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలను తెలుసుకొని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. గంటకు 50 లీటర్లు తాగునీటి సామర్థ్యం కలిగిన ప్యూరిఫైర్ యంత్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. స్థానిక సంస్థల కలెక్టర్ శ్రీజ ప్రత్యేకంగా కార్యచరణ చేశారని తెలిపారు.. సంక్షేమాధికారి ఎస్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

కాలినడకన పెనుగంచిప్రోలుకు


పెనుగంచిప్రోలులో మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): మండలంలోని జల్లేపల్లికి చెందిన తిరుపతమ్మతల్లి భక్తులు కాలినడకన ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు బయలు దేరారు. గ్రామానికి చెందిన వారు తిరుపతమ్మ మాల ధరించారు. స్వాములు పాదయాత్రగా బయలుదేరి శనివారం రాత్రి వెళ్లారు. పాదయాత్రద్వారా వెళుతున్న స్వాములకు అల్పాహారం, ఫలహారం భోజన సదుపాయాన్ని మాజీసర్పంచ్ బాషబోయిన శైలజ వీరన్న వారికి అందించారు.

ఘనంగా అక్షరాలతోవ వార్షికోత్సవం



కథల, కవితల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఖమ్మంఖానాపురంహవేలి ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): ప్రముఖ సాహితీ సంస్థ అక్షరాలతోవ సాహితీ సంస్థ 7వవార్షికోత్సం ఆదివారం నగరంలోని జెడ్పీ మీటింగ్‌హాల్లో నామా పురుషోత్తం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచిన కథలు, కవితలతో ప్రచురించిన పుస్తకాన్ని రిటైరర్డ్ ప్రధానోపాధ్యాయుడు పరిశ సీతారత్నం ట్రస్టు వ్యవస్థాపకుడు పరిశ పుల్లయ్యస్పర్శ సామాజిక అధ్యయన కేంద్రం చైర్మన్ స్పర్శ భాస్కర్ ఆవిష్కరించారు. సమాజహితాన్ని కోరుతూ సాహిత్య సేవ చేస్తున్న అక్షరాలతోవ సాహిత్య సంస్థను అభినందించారు. జేవీవీ రాష్ట్రనాయకులు నాగేశ్వరరావు, కవి విమర్శకులు సైదులు, రచయిత్రి పురిమళ్ళ సునంద, తాళూరి లక్ష్మీ గాయకుడు యోచన, సినీ దర్శకుడు కొత్తపల్లి శేషు అక్షరాలతోవ చేస్తున్న కృషిని కొనియాడారు. అనంతరం అన్నం శ్రీనివాసరావునుసన్మానించారు. కథల, కవితల విజేతలకు బహుమతులు అందించారు.గాయకులు పాగి వెంకన్న, సత్యానందం, రేళ్ళ శ్రీనివాస్ గీతాలు ఆలపించారు.ఈ కార్యక్రమంలో అక్షరాలతోవ నిర్వహకులు దాసరోజు శ్రీనివాస్, కవులు సయ్యద్ షఫి, కన్నెగంటి వెంకటయ్య, కంచర్ల శ్రీనివాస్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు,ఇబ్రహీం,నరేష్ పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం అందజేత

సత్తుపల్లి, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ద్వారకాపురి కాలనీ 7వ లైన్‌లో నూతనంగా నిర్మితమవుతున్న శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవాలయానికి దాతలు రూ.1,11,116 విరాళాన్ని ఆదివారం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలు డాక్టర్ పుతుంబాక అనిల్‌కుమార్, డాక్టర్ లక్ష్మీప్రశాంతి, మోనీషా, సీతాపతిరావు, నాగమాంబలను ఆలయ కమిటీ సభ్యులు ద్రోణంరాజు మల్లికార్జునశర్మ, వందనపు సత్యనారాయణ, రాగాల చంద్రారెడ్డి అభినందిస్తూ స్వామివారి శేషవస్త్రాలతో ఘనంగా సన్మానించారు.

అక్రమంగా ఇసుక తవ్వకాలు

» బావులను తలపిస్తున్న గోతులు
» చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

వైరా, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విప్పలమడక-పుణ్యపురం గ్రామాల మధ్యనున్న కట్టలేరు(గంగదేవిపాడు వాగు)లో ఇసుక అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అయినప్పటికీ అధికార యంత్రాంగం చోద్యం చూస్తుందనే విమర్శలున్నాయి. గత కొద్దిరోజుల నుంచి ఇసుక అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా నడుస్తున్నాయి. వ్యవసాయ బావులను తలపించే విధంగా భారీ గోతులు పెట్టి ఇసుకను తోడేస్తున్నారు. పది అడుగుల లోతులోనుంచి ఎక్స్‌కవేటర్ల ద్వారా ఇసుక అక్రమ తవ్వకాలు చేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాతో కొంతమంది భారీగా దండుకుంటున్నారు. చిన్నపాటి తటాలకు తలపించే విధంగా ఇసుక అక్రమంగా తోడేస్తుండటంతో కట్టలేరు పక్కనే భూములున్న రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ భూముల అంచుల్లోనే కట్టలేరులో ఇసుక అక్రమ తవ్వకాలు చేస్తున్నందున వరదల సమయంలో తమ భూములు కోతకు గురయ్యే ప్రమాదముందని వాపోతున్నారు. ఇదిలా ఉంటే గతంలో కట్టలేరు ఇసుక దిబ్బలతో ఉండేది. అక్రమార్కుల వలన ప్రస్తుతం ఇసుక చూసేందుకు కూడా ఆనవాలు లేదు. ధర్మగడ్డి, జమ్ము మొలిచి వాటి మధ్య వరదల సమయంలో మేట వేసిన మట్టి, ఇసుక దిబ్బలను ఇప్పుడు అక్రమంగా తోడేస్తున్నారు. లోతుగా ఇసుక తవ్వకాలు జరుపుతుండటంతో గోతుల్లోకి నీరు చేరి బావులు, తటాలకు తలపిస్తున్నాయి. రైతులు, పశువులు, గొర్రెల కాపర్లు ఏట్లోకి వెళ్లిన సమయంలో ఈ గోతుల పరిస్థితి తెలియక ప్రమాదాల బారీన పడే అవకాశాలు కూడా మెండుగా ఉన్నాయి. ఇప్పటికైనా తమ కందించిన ఫిర్యాదు మేరకు పోలీసులు అక్రమ ఇసుకాసురులపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



కట్టలేరులో ఇసుక తవ్వకాలతో గుంతలలో చేరిన నీరు

చర్యలు తీసుకోవాలి

● పారుపల్లి కృష్ణారావు, రైతు



విప్పలమడక గ్రామానికి చెందిన మేడా రాంబాబు అనే వ్యక్తి తనకున్న ఎక్స్‌కవేటర్, ట్రాక్టర్లతో భారీ గోతులు పెట్టి ఇసుకను తోడేస్తూ పుణ్యపురంలోని ఒక కాంట్రాక్టర్‌కు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని విశ్రాంత పోలీస్ ఏఎస్ఐ అయిన అక్కడ భూములున్న రైతు పారుపల్లి కృష్ణారావు ఆదివారం వైరా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమ పొలం పక్కనే కట్టలేరు ప్రవహిస్తుందని గత సంవత్సరంలో వరదల కారణంగా ఆపేరులో మట్టి ఇసుక మేట వేసిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమ తవ్వకాలపై తమ భూమిని కౌలు చేస్తున్న రైతు సమాచారం ఇచ్చాడని తాను వెళ్లి పరిశీలించానని తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి, ఇసుక తవ్వకాలు జరిపిన వారిపై విచారించి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

ఆర్మీ జవాన్ల త్యాగాలు మరువలేనివి

» వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్



జవాన్ శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

కొణిజర్ల, ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): దేశ రక్షణ కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి శత్రువులపై చేసిన యుద్ధంలో ప్రాణాలు పోగొట్టుకుంటున్న ఆర్మీజవాన్‌ల త్యాగాలు మరువలేనివని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ కొనియాడారు. మండల పరిధిలోని అన్నవరం గ్రామంలో గత ఏడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆర్మీజవాన్ చల్లా శ్రీనివాస్ విగ్రహాన్ని కుటుంబ సభ్యులు వ్యవసాయభూమిలో ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. దేశప్రజల కోసం కష్టపడే జవాన్ మరణం బాధాకరమన్నారు. దేశభక్తి ప్రేమతో ప్రజల మనస్సుల్లో వారు ఎల్లప్పుడు చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూరంపల్లి రామారావు, బొర్రా రాజశేఖర్, చింతనిప్పు నరసింహరావు, రాంపుడి రోశయ్య, చెరుకుమల్లి రవి, పొట్లపల్లి శేషగిరిరావు, కమటాల రేణుక పాల్గొన్నారు.

వైరాలో టీటీడీ మెంబర్ నర్సిరెడ్డి



నర్సిరెడ్డితో తాతా సుధాకర్

వైరా, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ)మెంబర్ నన్నూరి నర్సిరెడ్డి వైరాలో కొద్దిసేపు ఆగారు. ఆదివారం భద్రాచలం వెళ్లి వస్తూ మార్గమధ్యలోని వైరాలో ఉన్న హోటల్‌లో ఆగి టీ సేవించారు. ఆసమయంలో టీడీపీ కొణిజర్ల మండల అధ్యక్షుడు తాతా సుధాకర్‌రావు మర్యాదపూర్వకంగా నర్సిరెడ్డిని కలిసి సన్మానించారు.

విరాళం అందజేత



విరాళం అందజేస్తున్న దాతలు

సత్తుపల్లి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ద్వారకాపూరి కాలనీ 7వ లైన్‌లో నూతనంగా నిర్మితమవుతున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవాలయానికి దాతలు రూ.1,11,116 విరాళాన్ని ఆదివారం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలు డాక్టర్ పుతుంబాక అనిల్‌కుమార్, డాక్టర్ లక్ష్మీప్రశాంతి, మోనీషా, సీతాపతిరావు, నాగమాంబలను ఆలయ కమిటీ సభ్యులు ద్రోణంరాజు మల్లిఖార్జునశర్మ, వందనపు సత్యనారాయణ, రాగాల చంద్రారెడ్డిలు అభినందిస్తూ స్వామివారి శేషవస్త్రాలతో ఘనంగా సన్మానించారు.

ఆర్థిక సాయం అందజేత



సహాయం అందిస్తున్న వడ్డెర సంఘ బాధ్యులు

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జవహర్ నగర్‌కు చెందిన ఉప్పు వెంకటనర్సమ్మ (55) మృతి చెందగా, ఆమె కుటుంబాన్ని వడ్డెర సంఘ బాధ్యులు ఆదివారం పరామర్శించారు. ఆమె నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి మృతురాలి భర్త గురవయ్యను ఓదార్చారు. రూ.8వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అద్దంకి అనిల్, వడ్డెర సంఘ బాధ్యులు పాల్గొన్నారు.

నేత్రదానం



నేత్రాలు సేకరిస్తున్న దృశ్యం

వైరా, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): వైరా మునిసిపాలిటీ 12వ వార్డులో ఆదివారం అనారోగ్యంతో మృతిచెందిన సుగ్గల నాగేశ్వరరావు నేత్రాలను కుటుంబసభ్యులు దానం చేశారు. లయన్స్‌క్లబ్ ప్రోత్సాహంతో ఖమ్మం నేత్రనిధికి దానం చేశారు. మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జున్‌రావు, లయన్స్‌క్లబ్ నిర్వాహకులు నాగేశ్వరరావు భౌతికకాయానికి నివాళులర్పించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మధిరటౌన్, ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): మధిరలోని టీపీఎం పాఠశాల పూర్వ విద్యార్థుల 47వ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. నాలుగు దశాబ్దాలుగా క్రమం తప్పకుండా ఓ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకోవడం ఐక్యతను తెలియచేస్తుందని పలువురు అన్నారు. పూర్వ విద్యార్థులు డా. జతిన్, ఐఐటి రిటైర్డ్ ప్రొఫెసర్ రామకృష్ణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు బీమిని శ్రీనివాసరావులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాదవరపు నాగేశ్వరరావు, మక్కెన నాగేశ్వరరావు, బాబ్లా తదితరులున్నారు.



పూర్వ విద్యార్థిని సన్మానిస్తున్న దృశ్యం

పేదల ఇండ్లస్థలాలు లాక్కుంటే పోరాటాలు చేస్తాం: సీపీఎం



మాట్లాడుతున్న శీలం నర్సింహారావు, మహిళలు

మధిర రూరల్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): మధిర పట్టణంలో 40సంవత్సరాల నుంచి నివాసముంటున్న పేదల ఇండ్లస్థలాలు లాక్కుంటే వారి తరపున పోరాటాలు నిర్వహిస్తామని సీపీఎం జిల్లా నాయకుడు శీలం నర్సింహారావు హెచ్చరించారు. ఆదివారం మధిరలో జరిగిన సమావేశంలో పేద మహిళలతో కలిసి ఆయన మాట్లాడారు. మధిర పట్టణంలో రెవెన్యూ అధికారులు ఇటీవల శ్మశాన వాటిక ఆక్రమణకు గురైందని దాని హద్దులను గుర్తించేందుకు సర్వే నిర్వహించారన్నారు. హద్దులను సక్రమంగా గుర్తించకుండా సర్వే నిర్వహించడం వల్ల సర్వే సక్రమంగా జరగలేదని ఆరోపించారు. శ్మశాన వాటికను ఆక్రమించారని 40సంవత్సరాల నుంచి నివాసముంటున్న ఆప్రాంత ప్రజలకు అధికారులు నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. వారు శ్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించలేదని, 30సంవత్సరాల క్రితం గజం రూ.పది చొప్పున కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాపినేని రాంనర్సయ్య, పడకంటి మురళీ, మందా సైదులు, గోపి పాల్గొన్నారు.

ప్రజాసంఘాల మహాధర్నాను జయప్రదం చేయండి

» సీఐటీయూ రాష్ట్ర నాయకుడు చలమాల

పెనుబల్లి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు చలమాల విఠల్‌రావు పిలుపునిచ్చారు. సీఐటీయూ మండల నాయకుడు గుడిమెట్ల బాబు అధ్యక్షతన ఆదివారం లంకపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కార్మికుల కనీస వేతనాల పెంపుదల గురించి ఇత ర శ్రామిక రంగాల మెరుగుదల గురించి కాని ఈ బడ్జెట్లో కనీసం ఊసే లేదనది, కోట్లాదిరూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పటికీ కార్మికుల గురించి ఊసే లేదని, పెట్టుబడిదారులకు పడావుపడిన కంపెనీలకు రాయితీలు ఇచ్చే బడ్జెట్ గా ఉందని విమర్శించారు. సమావేశంలో షేక్.రాజీవ్, మిద్దే స్వామి, మస్తాన్, లక్ష్మయ్య, జి.వెంకటేశ్వర్లు, చీపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన



పులిగుండాల ప్రాజెక్టును సందర్శిస్తున్న విద్యార్థులు

ఏన్కూరు, ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): పీఎంశ్రీ నిధులతో పర్యాటక ప్రాంతమైన పులిగుండాల ప్రాజెక్టును ఆదివారం ఏన్కూరు గురుకుల పాఠశాల విద్యార్థులు సందర్శించారు. సుమారు 640మంది విద్యార్థులు క్షేత్ర పర్యటనకు వెళ్లారు. అటవీశాఖ అధికారులు ప్రాజెక్టు పరిసరాలను వారికి వివరించారు. ఆటపాటలతో సందడి చేశారు. అటవీశాఖ డీఆర్వో సురేష్ కుమార్ వనాలపై అవగాహన కలిపించారు. అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవిరామయ్య, అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు విద్యార్థులకు అడువుల ప్రాముఖ్యత వివరించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ నుండీ సీఎంవో రాజశేఖర్, ఏఎంవో రవికుమార్, ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాసరెడ్డి, ఏటీపీ సునిల్, వేమరాజు, డిప్యూటీ వార్డెన్ విశ్వేశ్వరరావు, స్టాఫ్ నర్సు శారాస్వప్న, ఉపాధ్యాయులు లక్ష్మి, శ్రీనివాసరావు, చైతన్య, రజని, విజయ్‌కుమారి, జమునరాణి శ్రీనివాసరెడ్డి, రవికుమార్, ఇమామ్, సతీష్, చారి, నరసింహారావు, కుటుంబరావు విజయకుమారి, శామ్‌సుసన్నీసాబేగం, మోహన్, శివకుమార్, కృష్ణ, సన్నీ, పీఈటీ వీర పాల్గొన్నారు.

విద్యార్థుల పాదయాత్ర

ఎర్రుపాలెం, ఫిబ్రవరి9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మీనవోలు గ్రామంలో గల శ్రీ భాస్కర పాఠశాల పదోతరగతి విద్యార్థులు జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయానికి ఆదివారం పాదయాత్రగా వెళ్లి దర్శించుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత 23 ఏళ్లుగా పదోతరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు ముందు పాదయాత్ర చేసి శ్రీవారి పూజలో పాల్గొనడం సంప్రదాయంగా వస్తుందన్నారు. ప్రతి ఏడాది పాఠశాల నుంచి జమలాపురం ఆలయం వరకు 14కి.మీ. కాలినడకన చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్య, పీవీఆర్ జానకిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం



రోగులను పరీక్షిస్తున్న సిబ్బంది

వైరా, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముసలిమడుగు గ్రామంలో ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. వైరాకు చెందిన ఓ ఐకేర్ సెంటర్ వారు ఈ వైద్యశిబిరాన్ని నిర్వహించి కంటి పరీక్షలు చేసి కళ్లద్దాలు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ చింతనిప్పు కరుణాకర్, తడికమళ్ల నాగేశ్వరరావు, శ్రీను, సీతరామయ్య, వైద్యశిబిరం నిర్వాహకులు మాధవి, హనూక్‌రావ్, హుసేనమ్మ, వెంకటేశ్వర్లు, అలేఖ్య పాల్గొన్నారు.

రహదారి నిర్మాణ పనుల అడ్డగింత

చింతకాని, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని సీతంపేట- తిమ్మినేనిపాలెం రహదారి నిర్మాణ పనులను ఆదివారం రైతులు అడ్డుకున్నారు. రహదారి నిర్మాణ పనులు నిర్వహిస్తున్న ప్రొక్లైన్‌కు కరెంటు తీగలు తగలడంతో వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతులకు గురయ్యాయని, వాటికి మరమ్మతులు చేయకుండా విద్యుత్ అధికారులు, సదరు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. రోలర్‌కు అడ్డుగా కూర్చుని నిరసన తెలిపారు. విద్యుత్ లేక తమ పంట పొలాలు ఎండిపోతున్నాయని వెంటనే అధికారులు స్పందించి మరమ్మతులు నిర్వహించాలని కోరారు.



రోడ్డు నిర్మాణ పనులను అడ్డుకుంటున్న రైతులు

విద్యా, వైద్య రంగాలకు నిధులు కేటాయించాలి

» రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



సమావేశంలో మాట్లాడుతున్న రాంబాబు

ఏన్కూరు, ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): కేంద్రబడ్జెట్‌లో వ్యవసాయరంగంతోపాటు విద్య, ఆరోగ్య, సంక్షేమ రంగాలకు నిధులు ఎక్కువగా కేటాయించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఇందిరాపార్కువద్ద తలపెట్టిన మహాధర్నా విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం ఏన్కూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి ఆలోచన చేయలేదన్నారు. ఎరువుల సబ్సిడీ, పంటలబీమాపథకాలకు కోతపెట్టి కార్పొరేట్ సంస్థలకు రాయితీలు అందించేందుకు బడ్జెట్‌లో సానుకూల దృక్పథం కనిపిస్తుందన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మహాధర్నాకు రైతులు, కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈసమావేశంలో దొంతెబోయిన నాగేశ్వరరావు, భూక్యాలక్ష్మా, ఇటికాల లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్లలో మంత్రి తుమ్మల పర్యటన



వధువరులను ఆశీర్వదిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కొణిజర్ల, ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రమైన కొణిజర్లలో దొండపాటి కిషన్‌రావు కుమారుడు దొండపాటి వేణుమాధవ్, సౌమ్య దంపతుల రిసెప్షన్ వేడుకలకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వేడుకలకు హాజరై వధువరులను ఆశీర్వదించారు. అనంతరం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, ఎమ్మెల్సీ తాతా మధు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సూరంపల్లి రామారావు, బొర్రా రాజశేఖర్, రాంపుడి రోశయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఐ జాతీయసమితి సభ్యుడు భాగం హేమంతరావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల అందజేత



వృద్ధురాలికి నిత్యావసరాలు అందజేస్తున్న దృశ్యం

చింతకాని, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): ఆకలి అందరిది గ్రూప్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలోని ఓ నిరుపేద వృద్ధురాలికి నిత్యావసరాలను అందజేశారు. గ్రామ యువత ఓ గ్రూప్‌గా ఏర్పడి గ్రామంలోని నిరుపేదలు, అనాథలకు నిత్యావసరాలను అందజేస్తున్నారు. కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు వంకాయలపాటి లచ్చయ్య, మునికుంట్ల సుబ్బారావు, కొండా గోపి, బాహటం పణిరాజు పాల్గొన్నారు.

తాగునీటి సౌకర్యం ఏర్పాటు



పైపులైన్‌ను పరిశీలిస్తున్న నాయకులు

మధిర రూరల్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): తొండలగోపారం గ్రామంలో స్థానికంగా తాగునీటికి ఉపయోగించే బోరు నీరు లేక అడుగంటిపోయింది. అంతేకాక రైల్వే ట్రాక్ నిర్మాణం వల్ల గ్రామానికి వచ్చే మిషన్ భగీరథ నీళ్లు కూడా రావడం లేదు. దీంతో స్పందించిన మధిర ఏఎంసీ డైరెక్టర్, కాంగ్రెస్ నాయకుడు అద్దంకి రవికుమార్‌తో పాటు మరికొంత మంది స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సొంత ఖర్చులతో తొర్లపాడు ట్యాంకుకు వెళ్లే బోరు నుంచి తొండలగోపారానికి పైపులైన్ నిర్మించారు. పైపులైన్ పనులను అద్దంకి రవికుమార్, చేబ్రోలు కృష్ణ, వెంకటరెడ్డి పర్యవేక్షించారు.

'ఇస్లాం శాంతి ధర్మాన్ని ప్రభోధిస్తుంది'



మసీద్ సందర్శనలో ఎమ్మెల్యే మట్టా రాగమయి

కల్లూరు, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి) ఇస్లాం శాంతి ధర్మాన్ని ప్రభోధిస్తుందని ప్రముఖ ఇస్లాం ధార్మిక సందేశకులు మహ్మద్ యూసుఫ్, బ్రదర్ రఫీలు హితవు చెప్పారు. కల్లూరులో ఆదివారం జామే మసీద్‌లో జాతీయ సమైక్యత, మత సామరస్యాన్ని చాటి చెప్పాలనే సంకల్పంతో మస్జిద్ సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదర్భంగా ఏర్పాటైన ఇస్లాం ధార్మిక సదస్సులో వారు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజదేవి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు పసుమర్తి చందర్‌రావు, లక్కినేని కృష్ణ, మస్జిద్ సదర్ ఎండి హనీఫ్, మండల ముస్లిం కమిటీ అధ్యక్షుడు సయ్యద్‌అలీ, యస్‌కె యాఖుబ్‌అలీ ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలి



ఎమ్మెల్యేను కలిసిన సీపీఐ మండల కమిటీ నాయకులు

కారేపల్లి, ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): మండలంలో అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఆదివారం వైరా లో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ను కోరారు. సీపీఐ మండల కమిటి కార్యదర్శి బోళ్ళ రామస్వామి ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లి ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తానన్నారు.

సీపీఎం కార్యకర్త నాగేశ్వరరావు మృతి

కారేపల్లి, ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని విశ్వనాథపల్లిగ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ కార్యకర్త గంగధరని నాగేశ్వరరావు(68) ఆదివారం అనార్యోగంతో మృతి చెందాడు. ఆ పార్టీ జిల్లా నాయకులు కొండబోయిన నాగేశ్వరావు, మండల పార్టీ కార్యదర్శి కె.నరేందర్, మాజీ ఎంపీటీసీ వడ్డే ఆజేయ్‌బాబు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో వజ్జారామారవు, రేగళ్ల మంగయ్య, ఎస్‌కె.సైదులు, ఎస్‌కె. సైదులు, ఇమ్మడి నర్సయ్య, ఇంద్రారెడ్డి, దొంతు అనంతరాములు తదితరులు పాల్గొన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఘనంగా పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం

మధిరటౌన్, ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): తెలంగాణ పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం మధిరలోని ఆ సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సంఘ జిల్లా అధ్యక్షుడు ఆర్.రంగారావు జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పీఆర్టీయూ చారిత్రాత్మకమైన పోరాటాలు నిర్వహించి హక్కులు సాధించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మారెడ్డి, రవి కుమార్, వెంకటేశ్వరరావు, కొమ్ము శ్రీనివాసరావు, బూసా కోటేశ్వరరావు, శాంతబాబు, తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసిన సంఘటన ఆదివారం రాత్రి సత్తుపల్లి మండలం బేతుపల్లిలో చోటుచేసుకుంది.

సత్తుపల్లి ఎస్ఐ రఘు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామశివారులోని ఓ తోటలో 9మంది కలిసి పేకాటాడుతున్న సమాచారం అందుకున్న ఖమ్మం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేశారు. ఈ దాడిలో తోట యజమానితో పాటు పేకాట ఆడుతున్న 9మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.1,840నగదు, 9ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.